ప్రతి నిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేశిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక



ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి

Publisher&Editor: 9391690609,Office :7893003409

aksharamtsnews@gmail.com https//www.facebook.com/aksharamnewspaper/



www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

ఆదివారం 1 సెప్టెంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 166 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## పట్టాలెక్కిన మరో మూడు కొత్త వందే భారత్ రైళ్లు



## టూరిజం అభివృద్ధిపై సీఎం దృష్టి

-హుస్సేన్ సాగర్, నాగార్జున సాగర్‌లపై ఫోకస్

-సాగర్ వరకు ఫోర్‌లేన్ల రహదారి నిర్మాణం

-సాగర్‌లో బిద్దిజమ్ థీమ్ పార్క్ అభివృద్ధి



**హైదరాబాద్,ఆగస్ట్31(అక్షరం న్యూస్):**
టూరిజం అభివృద్ధిపై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. హైదరాబాద్ సహా నాగార్జునసాగర్‌ను అన్ని హంగులతో పర్యాటకులను ఆకట్టుకునేలా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. బుద్ధవనంలో అంతర్జాతీయ బుద్ధ మ్యూజియం నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇందులో భాగంగానే హైదరాబాద్ - నాగార్జునసాగర్ ఫోర్ లైన్ రహదారికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. హుస్సేన్ సాగర్ చుట్టూరా స్కై వాక్ వే.. వరల్డ్ క్లాస్ టూరిజం హబ్?ని నిర్మించడానికి ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. నాగార్జున సాగర్ బుద్ధవనంలో అంతర్జాతీయ స్థాయి బుద్ధ మ్యూజియంను ఏర్పాటు చేయను న్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నాగార్జున సాగర్ టూరిజంపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా దృష్టి సారించారు . ఇందులో భాగంగా హైదరాబాద్-నాగార్జున సాగర్ మధ్య

## 800 మెగా వాట్ల విద్యుత్ ప్లాంట్‌ను నిర్మిస్తాం

-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

-ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటుకు కృషి

-సింగరేణి కార్మికులకు కోటి రూపాయలు, కాంట్రాక్ట్ కార్మికులకు 30 లక్షల బీమా కల్పించాం

-పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణానికి అవసరమైన నిధులు తాజా బడ్జెట్ లో కేటాయించాం

-2035 నాటికి గరిష్ట విద్యుత్ డిమాండ్ 31 వెల మెగా వాట్ల అంచనా తో నూతన విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు

-పీఎం కుసుమ్ పథకం క్రింద మహిళా సంఘాల ప్రాదాన్యత కల్పిస్తూ మరో 4 వేల మెగా వాట్ల సోలార్ ప్లాంట్ ఏర్పాటు

-నెల రోజుల వ్యవధిలో రూరల్ టెక్నాలజీ సెంటర్ రామగుండంలో ఏర్పాటు

-రామగుండం నగరం పరిధిలో విస్తృతంగా పర్యటించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి





జ్యోతి నగర్ ఆగస్టు 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం ప్రజల భావోద్వేగాలతో ముడిపడిన అంశాన్ని ప్రజా ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి 800 మెగా వాట్ల విద్యుత్ ప్లాంట్ ను నిర్మించాలని నిర్ణయించిందని, తెలంగాణ జెన్ కో సింగరేణి సంయుక్తంగా ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపడుతాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. శనివారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రామగుండం నగరంలో రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, రాష్ట్ర బీసి,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష లతో పాటు విస్తృతంగా పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బృందాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఘనంగా స్వాగతం పలికారు. రామగుండంలోని 800 మెగా వాట్ల టీజీ విద్యుత్ ప్లాంట్ స్థలం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బృందం సందర్శించారు. అనంతరం సెక్టార్ 2 వద్ద 3 కోట్లతో నిర్మించిన నైపుణ్య కేంద్రాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రారంభించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అమృత్ 2.0, టి.యూ.ఎఫ్.డి. ఐ.సి క్రింద చేపట్టే పలు అభివృద్ధి పనులకు, సింగరేణి ఆధ్వర్యంలో 5 కోట్ల నిధులతో 23 కిలోమీటర్ల అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ ప్రాంగణంలో రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలోఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కలి మాట్లాడుతూ రామగుండం ప్రజల అభీష్టం మేరకు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రజా ప్రభుత్వం రామగుండంలో 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్ నిర్మిస్తామని డీప్యూటీ సీఎం ప్రకటించారు.

## మహిళలపై నేరాల్లో సత్వర న్యాయం జరగాలి

అదే వారి భద్రతకు భరోసా ఇస్తుంది

ఢిల్లీలో రెండు రోజుల న్యాయ సదస్సులో ప్రధాని మోడీ



## దోచిన సొమ్మును విదేశాల్లో దాచారు

రామగుండం బహిరంగ సభలో డిప్యూటీ సిఎం భట్టి




## మూడు రాష్ట్రాలకు కొత్తగా పిసిసి అధ్యక్షులు

తెలంగాణకు మహేశ్ కుమార్ గౌడ్

బెంగాల్‌కు దీపాదాస్ మున్షీ

కేరళకు కెసి వేణుగోపాల్

కాంగ్రెస్ వర్గాల సమాచారం



## నేరుగా రంగంలోకి దిగుతున్న రంగనాథ్

ఖానామెట్ ఈదులకుంట ఆక్రమణల పరిశీలన

అప్పా చెరువులో ఆక్రమణల కూల్చివేత



## వర్షాలతో అప్రమత్తంగా ఉండండి

ఎలాంటి పరిస్థితినైనా ఎదుర్కోవాలి

వరదప్రాంతాల్లో ప్రజలను హెచ్చరించండి

వర్షాల నేపథ్యంలో కలెక్టర్లకు సిఎస్ సూచనలు



**హైదరాబాద్,ఆగస్ట్31(అక్షరం న్యూస్):**
వర్షాల వల్ల ఎలాంటి ఆకస్మిక విపత్తునైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్లను సిఎస్ శాంతికుమారి ఆదేశించారు. కొన్ని ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్ అయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రతీ జిల్లా కలెక్టర్ కార్యాలయంతోపాటు జీహెచ్‌ఎంసీ, సచివాలయంలోనూ కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేయాలని చెప్పారు. లోతట్టు, వరద ప్రజలు వెళ్లకుండా నిఘా వేయాలని చెప్పారు. ఉధృతంగా పారే వాగుల వద్ద

మిగతా 4లో..

## ఏపీ వ్యాప్తంగా భారీ వర్షాలు

స్తంభించిన జనజీవనం

సిఎం ఓర్వకల్లు పర్యటన రద్దు

సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని ఆదేశం



# పదవి విరమణ కార్మికుని ఘన సన్మానం

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 30 అక్షరం న్యూస్:**
రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు పదవి విరమణ చేయగా పలువురు శనివారం ఘనంగా సన్మానించారు. 37 సంవత్సరాల 9 నెలల సర్వీస్ చేసి 61 సంవత్సరాల వయస్సు పూర్తితో ల్యాంప్ రూమ్ అటెండెంటుగా సింగరేణి సంస్థ ఆర్జీ3 ఓసి2 మైన్ సైట్ ఆఫీస్ నందు పదవీ విరమణ పొందిన వెంకటేశ్వర్లు-విజయ దంపతులను ఘనంగా సన్మానించడం జరిగింది. కల్వచర్ల గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు సింగరేణి ఉద్యోగిగా, కాంగ్రెస్ నాయకునిగా, ఐఎన్టీయూసి ట్రేడ్ యూనియన్ సభ్యుడిగా, పద్మశాలి కుల సంఘ నాయకునిగా చురుకుగా అన్ని కార్యక్రమాలలో పాల్గొంటూనే, తన స్వగ్రామం కల్వచర్లలో తనదైన శైలీలో వ్యవసాయ అధికారులు, కృషివిజ్ఞానకేంద్రం అధికారుల సలహా, సహకారంతో నూతన పద్ధతుల ద్వారా వ్యవసాయం చేసే ఆదర్శరైతుగా మంచి పేరుంది. తన కుటుంబం అందరు దాదాపుగా స్థిరపడినట్లుగా తెలియజేస్తూ, ఈ ఉద్యోగ విరమణ అనంతరం తన పూర్తికాలం ఉమ్మడి కల్వచర్ల గ్రామానికి సేవచేస్తానని, ఆరోగ్యంగా పదవివిరమణ చేస్తున్నందుకు సంతోషంగా ఉందని తెలియజేశారు. ఈ సందర్భంగా సన్మానకార్యక్రమంలో సింగరేణి అధికారులు ఓసి2 ప్రాజెక్ట్ అధికారి వెంకట రమణ, మేనేజరు రామారావు, అధికారులు నాగేశ్వర రావు, నాగరాజు, మురళి సంస్థ యాజమాన్యం తరుపున సన్మానించగా పలువురు విడివిడిగా శాలువాలు కప్పి, బహుమానాలు, జ్ఞాపికలు అందజేసి శు



భాకాంక్షలు తెలిపారు. ఐఎన్టీయూసి నాయకులు కోట రవిందర్ రెడ్డి, రామిళ్ళ మనోహర్, మాజీ సర్పంచులు యండి మంజూర్, , కరీంనగర్ ఏడిఈ పోతు జనార్ధన్, పద్మశాలి నాయకులు కొలిపాక సత్తయ్య, మెండె రాజమొగిళి, కుటుంబ సభ్యులతో పాటు తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం తరుపున జిల్లా అధ్యక్షులు కొలిపాక సారయ్య, సహాయకార్యదర్శి వేముల సతీష్ కుమార్, గుడెల్లి కనకయ్యలు పాల్గొని చేనేత శాలువతో సన్మానించి, మార్కండేయ ఫోటోను బహూకరించి శు

భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంకా సందెల కుమారస్వామి, యండి సలీమ్, గుండేటి రవిందర్, గోరంట్ల రాజమౌళి, మోరే శ్రీనివాస్, కుంట వెంకటస్వామి, బూర్ల సదానందం, వేముల బస్వరాజు, స్వీట్ హౌజు రాజు, బూర్ల తిరుమల్, శ్రీనివాస్, ఊరగొండ రమేష్, తదీతరులు పాల్గొన్నారు.

# అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న వృత్తిని రూపుమాపడం సరైనది కాదు

**- ఆర్ఎంపి పిఎంపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసమూర్తి**
**- టి ఎస్ ఎం సి, డీఎంహెచ్వో దాడులకు నిరసన**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 30 అక్షరం న్యూస్:**
అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న వృత్తిని రూపుమాపడం సరైనది కాదని ఆపద సమయంలో పేదవారికి పదమ చికిత్సలు అందిస్తున్నామని ఆర్.ఎం.పి పిఎంపి పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసమూర్తి అన్నారు. శుక్రవారం సెంటినరీ కాలనీ లో మంథని డివిజన్ కి చెందిన కమాన్పుర్, రామగిరి, ముత్తారం మండలాలకు చెందిన ఆర్ఎంపిలు సమావేశమయ్యారు. అనేక సంవత్సరాలుగా ఆర్ఎంపీ, పీఎంపీల వృత్తిలో కొనసాగుతూ.. ప్రజలకు ఆపద, అనారోగ్యం సమయాల్లో ప్రథమ చికిత్సలు అందిస్తున్నామన్నారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్న మాపై దాడులు నిర్వహిస్తూ వృత్తి కొనసాగించకుండా చర్యలు తీసుకోవడం సరైనది కాదని, ఇది మా జీవనోపాధిని దెబ్బతీయడమేనన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అనేక సంవత్సరాలుగా ఈ వృత్తిని కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేస్తూ ఉండడం జరుగుతుందన్నారు. అనూహ్య రీతిలో అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న మా వృత్తిని రూపు మాపే విధంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. వెంటనే దాడులు నిలిపి వేయాలని లేని యెడల ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ, పీఎంపీల మంథని డివిజన్ అధ్యక్షులు చారి, ప్రధాన కార్యదర్శి పైడయ్య,మండల శాఖ అధ్యక్షులు బొద్దుల జగదీశ్వర్, కమాన్పూర్ మండల అధ్యక్షులు కొలిపాక శంకర్, మంథని మండల అధ్యక్షులు రవి, ముత్తారం మండల అధ్యక్షులు సదానంద, రామగిరి మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్, కోశాధికారి అనిల్, సుంకే ప్రవీణ్, అశోక్, మాణిక్యం, రాము, బ్రహ్మం, నరసింహారెడ్డి, వెంకటేష్ లతో భారీగా ఆర్ఎంపి, పీఎంపీలు పాల్గొన్నారు.

**మాపై ఇంత కక్ష ఎందుకు...ప్రజలకు సేవలందిస్తునందుకా?**
**-మా జీవనోపాధిని దెబ్బతీయోద్దు**
**-రాష్ట్ర సర్కార్ కు ఆర్ఎంపి, పీఎంపీ ల వినతి**

మాపై ఇంత కక్ష ఎందుకు...ప్రజలకు సేవలందిస్తునందుకా? అని ఆర్ఎంపి, పీఎంపీ ల పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం సెంటినరీ కాలనీ లో మంథని డివిజన్ కి చెందిన కమాన్పుర్, రామగిరి, ముత్తారం మండలాలకు చెందిన ఆర్ఎంపిలు సమావేశమయ్యారు. అనేక సంవత్సరాలుగా ఆర్ఎంపీ, పీఎంపీల వృత్తిలో కొనసాగుతూ.. ప్రజలకు ఆపద, అనారోగ్యం సమయాల్లో ప్రథమ చికిత్సలు అందిస్తున్నామన్నారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తున్న మాపై దాడులు నిర్వహిస్తూ వృత్తి కొనసాగించకుండా చర్యలు తీసుకోవడం సరైనది కాదని, ఇది మా జీవనోపాధిని దెబ్బతీయడమేనన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అనేక సంవత్సరాలుగా ఈ వృత్తిని కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేస్తూ ఉండడం జరుగుతుందన్నారు. అనూహ్య రీతిలో అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న మా వృత్తిని రూపు మాపే విధంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. వెంటనే దాడులు నిలిపి వేయాలని లేని యెడల ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ, పీఎంపీల మంథని డివిజన్ అధ్యక్షులు చారి, ప్రధాన కార్యదర్శి పైడయ్య,మండల శాఖ అధ్యక్షులు బొద్దుల జగన్(రామగిరి), కొలిపాక శంకర్(కమాన్ పూర్), రవి(మంథని), సదానందం(ముత్తారం)లతో భారీగా ఆర్ఎంపి, పీఎంపీలు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేసే బాధ్యత మాది....!

**రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు.**
**ప్రభుత్వ విప్, ఆది శ్రీనివాస్.**
**ఎరువుల గోదాం నిర్మాణానికి భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్.**





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 31 (అక్షరం న్యూస్):**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్,రూరల్ మండలంలోని మారుపాక, మల్లారం, నూకలమర్రి గ్రామంల్లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లి వేములవాడ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన ఎరువుల గోదాం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొని భూమి పూజ నిర్వహించారు..

**ఆది శ్రీనివాస్ కామెంట్స్.**
రైతుల ప్రయోజనాల కోసం,అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుంది...దేశానికి, ప్రపంచానికి అన్నాన్ని అందించే రైతన్నకు అండగా నిలవలసిన బాధ్యత ప్రభుత్వాలకు ఉంది..రైతుల ద్వారా ఎన్నికైన ఫ్యాక్స్ సంఘాలు, సింగిల్ విండోలు రైతులకు సేవలను అందిస్తున్నాయి..గోదాంలో నిర్మాణాల వలన రైతులకు ఎరువులు అందుబాటులో ఉండడంతో పాటు, విత్తనాల నిల్వ చేసుకోవడానికి ఎంతో ఉపయోగపడతాయి..జిల్లా కలెక్టర్ తో జరిగిన మొదటి సమావేశంలో ప్రతి గ్రామానికి ఎరువుల గోదాం నిర్మాణం చేయాలని ఆరోజు సమావేశంలో చెప్పడం జరిగింది..ప్రతి గ్రామంలో రైతులకు గోదాం నిర్మాణం చేసి అందుబాటులో ఉంచడం వలన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యం కొనుగోలు చేసి ఆయా గ్రామాల్లో గోదాంలో నిలువ చేసే అవకాశం ఉంటుంది..ప్రతి గ్రామంలో గోదాముల నిర్మాణానికి ప్రభుత్వ పక్షాన ప్రత్యేక దృష్టి పెట్టడం జరుగుతుంది..రైతులకు మేలైన వంగడాలు ఇవ్వాలని, భూసార పరీక్ష నిర్వహించి దానికి అనుగుణంగా కొత్త కొత్త వంగడాలు అందించాలని గతంలో అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది..రైతులను రాజుగా చేయడం సంకల్పంగా పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ముందుకు పోతుంది..గతంలో ప్రధానమంత్రిగా మన్మోహన్ సింగ్, ఉమ్మడి రాష్ట్రం ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేశాం..గత ప్రభుత్వం ఏకకాలంలో రుణమాఫీ చేస్తామని చెప్పి పావలా పావలా రుణమాఫి చేశారు..దేశ చరిత్రలోనే ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకొని రైతులందరికీ ఏక కాలంలో రుణమాఫీ చేసాం.. మీ ఆశీస్సులతో అధికారంలోకి వచ్చాక రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాటకు కట్టుబడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 31 వేల కోట్లు రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదింప చేసుకొని జూలై 15 న రుణమాఫీ జీవో తీసుకువచ్చాం..



జూలై 18వ తేదీన 0 నుంచి 1 లక్ష వరకు ఉన్న రైతులకు, జులై 30న లక్ష యాభై వేల వరకు, ఆగస్టు 15న 2 లక్షల వరకు మీ ప్రభుత్వం మీరు ఎన్నుకున్న ఉన్న ప్రభుత్వం రుణమాఫీ చేసింది..కేవలం 27 రోజుల్లోనే దాదాపు 22.37 లక్షల మంది రైతుల కుటుంబాలకు దాదాపు రూ.18 వేల కోట్ల రుణమాఫీ నిధులు జమ చేయటం తెలంగాణ చరిత్రలో ఇదే మొదటిసారి...సాంకేతిక కారణాలతో రుణమాఫీ కానీ అర్హులైన రైతులకు మా ప్రభుత్వ అండగా ఉంటుంది..ఇందులో ఆధార్ కార్డు తప్పుల వలన, బ్యాంకర్లు వివరాలు తప్పుగా పంపడం వలన, రేషన్ కార్డ్ లేకుండా కుటుంబంలో సాంకేతిక లోపం వలన, బ్యాంకర్లు గతంలో తండ్రి పేరు పై ఉంటే తదుపరి తండ్రి విదేశాల్లోకి వెళితే వారి కొడుకు పేరు పైన రుణాలు రీ షెడ్యూల్ చేయడం వలన సాంకేతికంగా ఇబ్బందులు ఏర్పడ్డాయి..వాటి కోసం ప్రభుత్వం గ్రీవెన్స్ ఏర్పాటు చేసి రుణమాఫీ కానీ వారి నుండి దరఖాస్తులు స్వీకరిస్తుంది.. గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు రైతుల ఇండ్ల వద్దకు వెళ్లి వివరాలు సేకరిస్తున్నారు..రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దు..అర్హులైన ప్రతి ఒక్క రైతు రుణమాఫీ చేసే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది..మీరు ఎన్నుకున్న సేవకుడిగా మీకు మాటిస్తున్న అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తాం..మేం ప్రజల నుంచి వచ్చాం ప్రజాపాలన అందిస్తున్నాం.ప్రజల పక్షాన ఏ సమస్య ఉన్న పరిష్కారానికి రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధంగా ఉంది.

# కెవికె నీ సందర్శించిన తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం బృందం సభ్యులు





**సూర్యాపేట/గరిడేపల్లి/ఆగస్ట్31 (అక్షరంన్యూస్):-**
కృషి విజ్ఞాన కేంద్రం, గడ్డిపల్లి లో తెలంగాణ డెవలప్మెంట్ ఫోరం, హైదరాబాద్ సభ్యుల బృందం శనివారం సందర్శించడం జరిగింది. సీనియర్ సైంటిస్ట్,హెడ్, శ్రీ. డి.నరేష్ కెవికె ద్వారా చేపడుతున్న కార్యక్రమాలన్నీ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వార తెలియజేసి ,కెవికె నందుగల డేమో యూనిట్స్ గురుంచి పోరం బృందానికి విరంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫౌండర్ మరియు ప్రెసిడెంట్ కే. ఇంద్రా రెడ్డి మాట్లాడుతూ కెవికె ద్వారా చేపడుతున్న వివిధ క్షేత్ర పరీలనలు, శిక్షణా కార్యక్రమాలు, సదస్సులు వివిధ వ్యవసాయ సంబంధిత డేమో ప్రదర్శనలు జిల్లా రైతాంగానికి ఎంతో ఉపయోగకరమని మరియు ఇక్కడ విద్య అభ్యసిస్తున్న హార్టికల్చర్ డిప్లమా స్టూడెంట్స్ తో ప్రకృతి వ్యవసాయం, పంట మార్పిడి మరియు తేనెటీల పెంపకంతో పంట దిగుబడులు పెరగడం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమన్నీ ఉద్దేశించి శ్రీ. పి. నరేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గారు మాట్లాడుతూ మునుమందు కెవికె తో మా సంస్థ పనిచేస్తోంది అని రాబోయే రోజుల్లో జిల్లా రైతాంగానికి అభివృద్ధి పరమైన సాంకేతికతను తీసుకొస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ. శ్రీధర్ రెడ్డి, సైంటిస్ట్, ఈక్రిసెట్, హైదరాబాద్ ఎం.వి. గోనా రెడ్డి, ఛైర్మన్, ఏ. అనిల్, సెక్రెటరీ, కె.ఆర్. చారి డా.ఎన్. నర్సింహా రెడ్డి అగ్రికల్చర్ సైంటిస్ట్, సి.హెచ్. రవీంద్రా రెడ్డి, ఎం. అజయ్ రెడ్డీ మరియు కెవికె శాస్త్రవేత్తలు సి. హెచ్.నరేష్, ఏ.కిరణ్, టి. మాధురి, ఎన్. సుగంధి, ఏ.నరేష్, ఆఫీసు సిబ్బంది మరియు ఉద్యాన విధ్యార్ధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది....!

**ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**
**ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్.**





**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 31 (అక్షరం న్యూస్):**
వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో తెలుగు స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వర్తించి ఉద్యోగ విరమణ చేసిన డా , సంకేపల్లి శివప్రసాద్ సన్మాన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. వారు మాట్లాడుతు గత 35 సంవత్సరాలుగా వివిధ పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు విద్యాబోధన చేసి నేడు పదవి విరమణ చేస్తున్నా సంకేపల్లి శివప్రసాద్ కు పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు.. తను ఉపాధ్యాయుడిగా ఎంతోమంది విద్యార్థులు విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి తోడ్పాటు అందించారు..గతంలో జెడ్పిటిసి సభ్యుడిగా ఎంపీటీసీ సభ్యుడిగా దేవస్థానం చైర్మన్గా ఉన్న సమయంలో ఉపాధ్యాయుల పదమే విరమణ కార్యక్రమం నిర్వహిస్తే తప్పకుండా హాజరై వారిని సన్మానించే వాడిని వారు చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ వారికి ధన్యవాదాలు చెప్పేవాడిని..విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రుల వద్ద గడిపే సమయం కంటే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులతో గడిపే సమయం ఎక్కువగా ఉంటుంది.. ప్రతి విద్యార్థిని మట్టిలో మాణిక్యాల లాగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయుని ఉపాధ్యాయులపై ఉంది.. వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలి..వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి జీవితంలో ఉన్నత స్థాయిలో ఉండేలా చూడాలి.. ప్రజా ప్రభుత్వం వచ్చాక ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతిలో 10/10 వచ్చిన విద్యార్థి విద్యార్థులకు సన్మానం చేయడం చూశాం..ఇటీవల సుమారు 17వేల పై చిలుకు ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించాం.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో డిఎస్సీ నిర్వహిస్తే మళ్ళీ ప్రజా ప్రభుత్వంలో మెగా డీఎస్సీ నిర్వహించాం..ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుంది.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం 6000 కోట్ల నిధులు వెచ్చించి వివిధ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల వసతుల ఏర్పాటుకు కృషి చేసింది..ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నానని ఆనాటి రోజులను గుర్తు చేసుకున్నారు..ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు పరీక్షల్లో 10/10 సాధిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సన్మానం చేపిస్తానని హామీ ఇచ్చారు..విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే విద్య బోధనలు శ్రద్ధగా వింటూ జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు..

# భారీ వర్షాల నేపథ్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

**-కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ...**

**భద్రాద్రి కొత్తగూడెంజిల్లా/కొత్తగూడెం/ఆగష్టు 31/అక్షరం న్యూస్ :**
జిల్లాకు నాలుగు రోజుల పాటు భారీ వర్ష సూచన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికార యంత్రంగాన్ని అప్రమత్తం చేశారు. ఇందుకోసం ఐడిఓసి కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ తో పాటు 24 గంటలు పర్యవేక్షణ నిమిత్తం సిబ్బందిని విధులు కేటాయించారు. కలెక్టరేట్ కార్యాలయంలో 08744-241950 నెంబర్ అందుబాటులో ఉంటుందని, నిరంతరం సమాచార నిమిత్తం 18 మంది సిబ్బందిని కేటాయించినట్లు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సిబ్బంది శనివారం సాయంత్రం నుంచి నాలుగో తేదీ సాయంత్రం వరకు నిరంతరం అందుబాటులో సేవలందిస్తారని తెలిపారు...



# దామోదర్ రెడ్డి సేవలు మరువరానివి

**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) డిసెంబర్ 30 అక్షరం న్యూస్**

రామగిరి మండలం ఆదివారం పేట ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం దామోదర్ రెడ్డి సేవలు మరువరానివే అని ఆదివారం పేట తాజా మాజీ సర్పంచ్ మైదం కుమార్ పటేల్ అన్నారు. శనివారం దామోదర్ రెడ్డి పదవి విరమణ సందర్భంగా గ్రామస్తులు విద్యార్థులు పాఠశాల సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మైదం కుమార్ మాట్లాడుతూ...
ఎన్నో సంవత్సరాలుగా పాఠశాలలో సేవలు చేస్తూ విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఆయనకు ఆయనే సాటి అని అన్నారు. ఎందరో విద్యార్థులను మేధావులుగా తీర్చిదిద్దా ఘనత దామోదర్ రెడ్డి కే దక్కిందని స్పష్టం చేశారు. ఆయన పాఠశాల చేసిన సేవలు మరువరానివని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు తోటి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నీ కూతుర్ని కిడ్నాప్ చేశాం అంటూ.. అపరిచిత వ్యక్తి బెదిరింపు కాల్

**కరీంనగర్/ చిగురుమామిడి /ఆగస్టు 31 (అక్షరం న్యూస్)**
నీ కూతుర్ని కిడ్నాప్ చేసాం డబ్బులు పంపించకుంటే చంపేస్తామంటూ అపరిచిత వ్యక్తి చేసిన బెదిరింపు ఫోన్ కాల్ మండలం లో సంచలనంగా మారింది.స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన నీలిగొండ దశరథ్ అనే వ్యక్తి క్షౌరశాల నిర్వహిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.శనివారం ఉదయం పూట అతని ఫోన్ కి వాట్సాప్ వీడియో కాల్ ద్వారా ఓ అపరిచిత వ్యక్తి హిందీలో మాట్లాడుతూ తాను పోలీసునని..నీ కూతుర్ని కిడ్నాప్ చేశామని ఆమె తమ వద్దే ఉందంటూ బెదిరింపులు చేశారు.ఫోన్ కట్ చేస్తే చంపేస్తామని ఫోన్ పే గూగుల్ పే ద్వారా డబ్బులు పంపియాలని బెదిరించారు. ఒకసారిగా దశరథ్ భయభ్రాంతులకు గురయ్యాడు.తన కూతురు కూడా ఇటీవల వాళ్ళ అమ్మమ్మ ఇంటికి సిద్ధిపేటకు వెళ్లడంతో మరింత ఆందోళన గురయ్యాడు. వెంటనే అప్రమత్తమై వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఎస్సై బండి రాజేష్ కు ఫిర్యాదు చేశాడు. ఆపరిచిత వ్యక్తి సైబర్ నేరగాడంటూ పోలీసులు గుర్తించారు.ఇలాంటి సైబర్ నెరగాళ్ళ వాట్సప్ వీడియో ఆడియో కాల్ స్పందించకూడదని,అప్రమత్తంగా ఉంటూ వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ఎస్సై తెలిపారు.

# ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులకి స్వాగతోత్సవ కార్యక్రమం



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఆగస్టు 31 (అక్షరం న్యూస్)**
గంభీరావుపేట మండలం దమ్మన్నపేటఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులకి సాగతోత్సవ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బొందుగు రమేష్ విద్యార్థులు సాధించిన ప్రగతిని మరియుభవిష్యత్తు సంబంధించి దిశా నిర్దేశం చేశారు.పిల్లలకి ఆటవిడుపు కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించార్ ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.బొంది రమేష్ మరియు ఉపాధ్యాయులు సుమలత, నరసింహారాజు,ప్రభావతి,పావని,సంగీత, చంటిబాబు మహాలక్ష్మి హరీష్,సురేందర్, రేణుక,రిజ్వాన్,జగదీష్ బాలచందర్ ఆసియా బేగం,మారుతి,వెంకటేష్, మంజుల.పాల్గొనన్నరు.

# కుర్లా గ్రామంలో అన్నా బహు సాటే 104జయంతి ఉత్సవాలు



**మద్నూర్ / ఆగస్టు 31 (అక్షరం న్యూస్ – కామారెడ్డి )**
డోంగ్లీ మండలం కుర్లా గ్రామంలో అన్నబాహు సాటే 104 వ జయంతి ఉత్సవాలు నిర్వహించడం జరిగింది.జిల్లా అధ్యక్షులు భూమయ్య మాట్లాడుతు అన్నగారిన వర్గాల సాహితీ చైతన్య దీప్తి మహారాష్ట్రలోని సాంగ్లీ జిల్లాఅటెగవ్ గ్రామం లో 1920 ఆగస్టు 1న జన్మించారు మాతంగికులానికి చెందినా ఆయన చిన్న అప్పటినుండీ వివక్షకు గురయ్యారు మహారాష్ట్ర సమాజంలో మాతంగి కులనికి చెందిన వారని అంటరాని వారని పేదరికం అంటరానితనంతో బాల్యంలోనే ఎన్నో కష్టాలు పడిన అన్న బాహు సాట్టే సంఘ సంస్కర్తగా తన గలాన్ని వినిపించారు అన్నగారిన జాతుల కోసం సబ్బదయంతో ఎన్నో రచనలు చేశారు సాంఘిక సంస్కర్తగా రచయితగా కార్మిక పక్షపాతిగా గాయకుడిగా ఉద్యమకారుడుగా అనేక పోరాటం చేశారు బార్కిస్ట్ కమ్యూనిజం అంబేద్కర్ ఆలోచన విధానంతో ప్రభావితం అయ్యారు అన్న బాహుసా ట్టే రాసిన 35నవలలు అభ్యుదయ భావజాలంతోజానపద సామాజిక మాతంగి కులానికి చెందినా అన్నా బహు సాట్టే తమాషా పేరుతో అనేక ప్రదాచనలు ప్రజా వ్యతి రేఖ పోరాటాలు ఎప్పటి కప్పుడు ఎండ కటే వారు 1940నుండీ 1950వరకూ ఎన్నో ఉద్యమాలోక్రియా శీలక పాత్రా పోచరూ రైతూ కూలీలు కర్మిక హక్కుల కోసం నిరంతరం పోరాడారు బడుగు బలహీనవర్గాలకు యే అజది జుట్టి హై దేశ్ కి జనతా భూకీ హై అన్ని నిలదీశారు రష్యా ను అమితంగా ఆకట్టుకుంది అన్నా బహు సాటే ను ఎంతో గౌరవించింది కొన్ని నెలలుపాటు రష్యా ప్రజలు స్వరించుకుంటున్నారు రష్యా ప్రధాని వారిని సన్మానించారు ఇంత పెద్ద సంఘసంస్కర్త కవి ఇంటి గొప్ప నాయకున్ని ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అధ్యక్షులు రుసేగంభూమయ్య డోంగ్లి మండల అధ్యక్షులు రాజు పటేల్ , గాజ్జు దేశాయి,పటేల్, శివాయ పటేల్, అశోక్ పటేల్ , , మాజీ ఎంపిటిసి లచ్చాన్ గంగారాం, గ్రామ అధ్యక్షులు, పి వెంకట్ , సాయిరాం ,సాయిలు, పీరయ్యా , విజయ్, మారుతీ, భూమయ్య, ఫీరయ్య, కిషన్, సాయికిరణ్, తుకారాం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## పండుగలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

### ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ : రవీందర్ నాయక్



**కామారెడ్డి జిల్లా/లింగంపేట్-ఎల్లారెడ్డి/ఆగస్టు 29/అక్షరంన్యూస్:**
పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకో వాలని ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీం దర్ నాయక్ అన్నారు శనివారం లింగంపే ట్ మండల కేంద్రంలో నిర్వహించిన పీస్ మీటింగ్ కు ఆయన హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వినాయక చవి తి ఉత్సవాలను ప్రజలు ప్రశాంత వాతావ రణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో లింగంపేట్ తాసిల్దార్ న రేందర్ ఎంపీడీవో నరేష్ ఎస్సై అరుణ్ కు మార్ ఏఎస్ఐ ప్రకాష్ తదితరులు గ్రామస్తు లు పాల్గొన్నారు



# ప్రభుత్వ విద్యా రంగాన్ని అస్తవ్యస్తంగా మార్చేసిన కాంగ్రెస్ సర్కార్

**–బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గం ఉపాధ్యక్షులు భక్తు విజయ్ కుమార్**

**చొప్పదండి /కరీంనగర్,ఆగస్టు 31 (అక్షరం న్యూస్ )**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాల విద్యను నిర్లక్ష్యం చేస్తుంది అని బీఆర్ఎస్ యువజన విభాగం నియోజకవర్గం ఉపాధ్యక్షులు భక్తు విజయ్ కుమార్అన్నారు . విద్యార్థులు లేరన్న కారణంతో ఈ ఏడాది వందల స్కూళ్లను మూసేసే ప్రయత్నం చేస్తున్నారని వార్తలు వస్తున్నాయని,ఇదే నిజమైతే ఇంతకన్నా ఆందోళన చెందాల్సిన అంశం మరొకటి లేదన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాల్సిన ప్రభుత్వం ఆ దిశగా చర్యలు చేపట్టకుండా స్కూళ్లను మూసివేయాలని భావిస్తుండటం ఏంటి అన్నారు. 2024లో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల సంఖ్య అంతకుముందు ఏడాదితో పోల్చుకుంటే దాదాపు 2.4 లక్షలు తగ్గింది. ఇది రాష్ట్ర విద్యారంగానికి ప్రమాద సంకేతమని ఆందోళన వ్యక్తం చేశారు. 8 నెలల కాలంలోనే ప్రభుత్వ విద్యను కాంగ్రెస్ సర్కార్ అస్తవ్యస్తం చేసిందని మండిపడ్డారు. అసలు ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్య ఎందుకు తగ్గుతుందో గుర్తించి ఆ సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం నిద్రావస్థలో ఉండటంతోనే ఈ దుస్థితి దాపురించిందన్నారు.ప్రధానంగా విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా టీచర్ల సంఖ్య లేకపోవటంతోనే ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు తగ్గుతున్నాయని విజయ్ ఆరోపించారు.రాష్ట్రంలో దాదాపుగా 25 వేల టీచర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెంటనే వాటిని భర్తీ చేయాల్సిన అవసరముందన్నారు. సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వమే సమస్యలను సృష్టిస్తోందని మండిపడ్డారు. విద్యార్థులు లేరంటూ స్కూళ్లను మూసివేయటం, టీచర్లను డిప్యూటేషన్ మీద ఇతర స్కూళ్లకు పంపించటంతో చాలా చోట్ల విద్యార్థులకు ప్రభుత్వ విద్య దొరకని పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనికి తోడు సరైన మౌలిక వసతులు లేకపోవటం, నాణ్యమైన ఆహారాన్ని అందించకపోవటం, స్కూళ్లలో, సంక్షేమ వసతి గృహాల్లో శుభ్రత, భద్రత లేని పరిస్థితి నెలకొనటంతో ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలంటేనే తల్లితండ్రులు భయపడే పరిస్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిందని దుయ్యబట్టారు. గత కొన్ని రోజులుగా గురుకుల స్కూళ్లలో జరుగుతున్న సంఘటనలు, వసతి గృహాల్లో విష ఆహారం, భద్రత లేని పరిస్థితులు, విద్యార్థులు లేరంటూ స్కూళ్లను మూసివేస్తున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయన్నారు. ఇది తెలంగాణ సమాజానికి ఎంతమాత్రం మంచిది కాదని అన్నారు.
పేద, మధ్య తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించటం ప్రభుత్వం బాధ్యత. ఆ బాధ్యత నుంచి తప్పించుకునేందుకు సీఎమ్ రేవంత్ రెడ్డి సర్కార్ కుంటి సాకులు వెతుక్కుంటుందని విమర్శించారు.కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రభుత్వ విద్యను ప్రోత్సహించేందుకు ఎన్నో కార్యక్రమాలను చేపట్టిన విషయాన్ని ఈ సందర్భంగా విజయ్ గుర్తు చేశారు. గతంలో ఎప్పుడు లేని విధంగా వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలను ప్రారంభించటం తో పాటు విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించామన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో సన్న బియ్యంతో భోజనం పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్, మీడియాన్ని ప్రవేశ పెట్టి ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ విద్య వ్యవస్థను బలోపేతం చేసేందుకు వ్యవస్థగతంగా తీసుకోవాల్సిన అన్ని చర్యలపై కేసీఆర్ గారు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. స్కూళ్లలో డ్రాఫౌట్స్ ను నివారించేందుకు బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని కూడా తెచ్చామన్నారు. ఫలితంగానే గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల కోసం పోటీ పడే పరిస్థితి వచ్చిందన్నారు.కేసీఆర్ వేసిన బాటను మరింత పటిష్టం చేయాల్సిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సోయి లేకుండా ప్రవర్తిస్తోందన్నారు. స్కూళ్లలో విద్యార్థుల ప్రవేశాలు తగ్గిపోవటానికి కారణాలను అన్వేషించి వాటి నివారణపై దృష్టి పెట్టకుండా స్కూళ్లను మూసివేయటమేమిటని ప్రశ్నించారు. అంటే పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువుకోవటం రేవంత్ రెడ్డి సర్కార్ కు ఇష్టం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలను సృష్టించి తద్వారా విద్యార్థులు లేరంటూ స్కూళ్లను మూసివేయాలని భావిస్తున్నారా అని విజయ్ నిలదీశారు. అత్యంత ప్రాధాన్యమైన ఈ అంశాన్ని ఇంత నిర్లక్ష్యం చేస్తుండటం ఆందోళన కలిగిస్తోందన్నారు.



అసలు విద్యా వ్యవస్థలో ఏం జరుగుతుందో ఈ రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేదు. ముఖ్యమంత్రి కి విద్యా వ్యవస్థపై పట్టింపు లేదు. అధికారంలోకి వచ్చిన నాటి రాజకీయాలు, డైవర్షన్ టాక్టిక్స్ తప్ప ప్రజల సమస్యలపై ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఈ అంశంపై దృష్టి పెట్టాలని విజయ్ సూచించారు. వెంటనే విద్యాశాఖకు మంత్రిని నియమించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గటానికి కారణాలు, ప్రభుత్వ విద్య ను బలోపేతం చేయటానికి తీసుకోవాల్సిన చర్యలపై సూచనలు చేసేందుకు విద్యావేత్తలు, మంత్రులతో కూడిన కమిటీ వేయాలని విజయ్ డిమాండ్ చేశారు.

## ఘనంగా కామ్రేడ్ దొండపాటి వర్ధంతి వేడుకలు..



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / దమ్మపేట మండలం/ ఆగస్టు 31 / అక్షరం న్యూస్ :–**
దమ్మపేట మండల పరిధిలోని నాయుడుపేటలో సిపిఎం నాయకుడు దివంగత దొండపాటి వెంకట సుబ్బారావు 26వ వర్ధంతి వేడుకలు సిపిఎం పార్టీ గ్రామ కార్యదర్శి చెన్నుబోయిన బ్రహ్మయ్య ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. తొలుత దొండపాటి స్థూపం వద్ద బ్రహ్మయ్య జెండా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మోరంపూడి శ్రీనివాసరావు పాల్గొని నిరుపేదల యొక్క హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు, నిస్వార్థ ప్రజా సేవకుడు మన దొండపాటి అని ఆయన చూపిన బాటలో ప్రజాసేవకు అంకితం కావాలని నిత్యం నిరుపేదల కష్టనష్టాలలో ముందుండి పేదల పక్షాన పోరాటం చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులుకూచిపూడి రవి, నేలపోలు బిక్షం, ఎస్కే నభి,గుండు రామ్మూర్తి, జల్లిపల్లి ముక్తేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే తాటి.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం / ఆగస్టు 31 / అక్షరం న్యూస్ :–**
దమ్మపేట మండల పరిధిలోని లింగాల పల్లి గ్రామంలో ఇటీవల జరిగిన వివాహ వేడుక సందర్భంగా అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు తాటి వెంకటేశ్వర్లు శనివారం నూతన దంపతుల ఇంటికి వెళ్లి దంపతులను ఆశీర్వదించి నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ సందర్భంగాతాటి మాట్లాడుతూ వధువు తల్లిదండ్రులు సోయం వెంకటేశ్వరరావు, గంగ తమకు ఎంతో ఆత్మీయులని వారి యొక్క కుమార్తె శ్రీమతి లక్ష్మి తనకు బిడ్డతో సమానమని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## బాధిత మహిళలకు భరోసాగా సఖి

### మహిళా న్యాయమూర్తి: హారిక



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 31/అక్షరంన్యూస్: బాధిత మహిళలకు సఖి భరోసా కల్పిస్తూ అండగా ఉంటుందని ఎ ల్లారెడ్డి మహిళా న్యాయమూర్తి హారిక అ న్నారు శనివారం ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని మీసన్ పల్లి రైతు వేదికలో జిల్లా స్థాయి సఖి కేంద్రం ఆధ్వర్యంలో మహిళల కు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏ ర్పాటు చేశారుఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా ఆమె హాజరయ్యారు ఈ సందర్భం గా మాట్లాడుతూ అన్యాయానికి గురైన మ హిళలకు సహాయం గృహహింస వరకట్న వేధింపుల బాధితులకు సఖి కేంద్రం భరోసా కల్పించి వారికి అండగా ఉంటుందని సూ చించారు మహిళలకు చట్టాలపై అవగాహ న ఎంతో అవసరమని అన్నారు ఈ కార్యక్ర మంలో ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీంద ర్ నాయక్ తదితరులు గ్రామస్తులు పాల్గొ న్నారు

## గణేష్ మండపాలనిర్వాహకులు రాష్ట్ర పో లీస్ పోర్టల్ నందు దరఖాస్తు చేసుకోవాలి

### ఎల్లారెడ్డి పట్టణ ఎస్ఐ: బొజ్జ మహేష్

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు31/అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి మండల కేంద్రంలో ని గణేష్ మండపాల నిర్వాహకులు రాష్ట్ర పోలీస్ పోర్టల్ నందు దరఖాస్తు చేసుకొని పోలీస్ స్టేషన్ లో అందజేయాలని ఎల్లారె డ్డి పట్టణ ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు శనివారం పత్రిక ప్రకటన విడుదల చేస్తూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను ఎలాంటి ఆ వాంఛనీయ సంఘటనను చోటు చేసుకో కుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకో వాలని సూచించారు భద్రత ప్రతిష్ట బందో బస్తు కొరకే తెలంగాణ రాష్ట్ర పోలీసు పోర్ట ల్ నందు దరఖాస్తు చేసుకోవాలనిఅన్నారు



# జోరు వానలతో జాగ్రత్తగా ఉండండి..

## కుండపోత వర్షాల నేపథ్యం లో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరుతూ..ఎంపీ రఘురాం రెడ్డి ప్రకటన

**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 31 (అక్షరంన్యూస్)**
ఖమ్మం: బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం ప్రభావంతో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి కోరారు.
ఈ మేరకు ఆయన శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో శు క్రవారం జల్లులు మొదలై..క్రమంగా.. భారీగా మారడంతో అందరూ జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. అత్యంత భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల వారు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇప్పటికే ఉభయ జిల్లాల ఉన్నతాధికారులతో మాట్లాడినట్లు పేర్కొన్నారు. పరిస్థితిని తెలుసుకుని..నిరంతరం క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బందితో సమీక్షిస్తూ..లోతట్టు ప్రా%శీ%తాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు.



# వర్షాలతో అప్రమత్తంగా ఉండండి

ఒక అధికారిని ప్రత్యేకంగా నియమించి, పర్యవేక్షించాలని చెప్పారు. వర్షాల దృష్ట్యా జిల్లాల్లో పాఠశాలలకు సెలవు దినంగా ప్రకటించుకునే నిర్ణయం జిల్లా కలెక్టర్లు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. రాగల రెండురోజలు పాటు అత్యంత భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ ఈ మేరకు రెడ్ అలెర్ట్‌ను జారీ చేసింది. ఈ క్రమంలో ప్రాణ, ఆస్తి నష్టం కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎస్ శాంతికుమారి కలెక్టర్లను ఆదేశించారు. వర్షాల నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్లతో ఆమె టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. డీజీపీ జితేందర్, మున్సిపల్ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, నీటి పారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా, వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్,గ÷ర్ సర్వీసుల శాఖ డీజీ నాగిరెడ్డి, జీహెచ్ ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాటా, మున్సిపల్ పరిపాలన విభాగం సంచాలకులు గౌతమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణతో పాటు సరిహద్దుల్లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయన్నారు. వరద ప్రభావం తీవ్రంగా ఉన్న ప్రాంతాల నుంచి ప్రజలను తరలించి పునరావాస శిబిరాలను ఏర్పాటు చేసే విషయంలో ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. భారీ వర్షాలు, వరదలతోనే తీసుకునే జాగ్రత్తలపై ప్రజలను ఎప్పటికప్పుడు ప్రసార మాధ్యమాల ద్వారా చైతన్య పరచాలన్నారు. గ్రామాలు, పట్టణాలలోని మంచినీటి వనరులైన ట్యాంకులు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, అంటువ్యాధులు ప్రబలకుండా బ్లీచింగ్ పౌడర్, క్లోరినేషన్ చేపట్టాలని ఆదేశించారు.
వైద్య బృందాలను అప్రమత్తం చేశామని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన మందులు సిద్ధంగా ఉంచామని చెప్పారు. ప్రస్తుతం ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలు హైదరాబాద్, విజయవాడలో ఉన్నాయని.. ఎలాంటి అవసరం ఉన్నా ముందస్తు సమాచారం ఇస్తే పంపిస్తామన్నారు. గోదావరి, కృష్ణా నదుల పరీవాహక ప్రాంతాల్లోని జిల్లాల కలెక్టర్లు మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భారీ వరదలు, వర్షాలతో కొన్ని చోట్ల చెరువులకు స్థానికులు గండ్లు పెట్టే అవకాశం ఉందని, దాంతో లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. అలాంటి చర్యలకు పాల్పకుండా నీటిపారుదల శాఖ అధికారులచే పర్యవేక్షించాలని సూచించారు. పోలీస్, నీటిపారుదల శాఖ, విపత్తుల నిర్వహణశాఖ, పంచాయతీ రాజ్‌శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌లో మాన్‌సూన్ ఎమ్జ్గ÷న్సీ బృందాలను అప్రమత్తం చేయడంతో పాటు మ్యాన్‌హోల్స్‌ను తెరవకుండా నిఘా వేయాలన్నారు.


# అక్రమ నిర్మాణాలపై స్టేకు టైమ్ ఇవ్వం

## రెండుమూడు గంటల్లోనే కూల్చేస్తాం

## శివారు ప్రాంతాల్లో పలు అక్రమ నిర్మాణాలు కూల్చివేత

**హైదరాబాద్,ఆగస్ట్31(అక్షరం న్యూస్):**
అక్రమ నిర్మాణాలపై హైడ్రా దూకుడు పెంచింది. గ్రేటర్ వ్యాప్తంగా చెరువులు ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన ఏ ఒక్కరిని వదలడం లేదు. బుల్డోజర్లతో గంటల్లోనే భారీ బిల్డింగులను సైతం నేలమట్టం చేస్తోంది. ఆక్రమణ నిర్మాణాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ హెచ్చరికలు జారీచేస్తున్నారు. చెరువులను కబ్జాలు చేసి కోర్టుకు పోయి స్టేలు తెచ్చుకుంటా అంటే కుదరదని హెచ్చరించారు. స్టే లు తెచ్చుకునే టైం కూడా ఇవ్వబోమని చెప్పారు. ఆక్రమణ నిర్మాణాలను 2-3 గంటల్లో కూల్చేస్తామన్నారు. ఏవరు ఏంటి అని తెలుసుకుని కూల్చివేతకు నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. మియాపూర్, శేర్లింగంపల్లి, మదీనగూడ ,నిజాంపేట పరిధిలో పలు ఆక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు హైడ్రా అధికారులు. చెరువుల ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్స్ లో నిర్మాణాలు చేపట్టిన వారిపై మియాపూర్ పీఎస్ లో కేసు నమోదు చేశారు. ఈ మేరకు వైశాలీ నగర్ ఈర్ల చెరువు బఫర్ జోన్ లో నిర్మాణాలు చేపట్టారని స్వర్ణలత, కృష్ణ కిషోర్ల పై కంప్లైంట్ చేశారు ఇరిగేషన్ శాఖ అధికారులు. ఈ అపార్ట్ మెంట్ లను హైడ్రా అధికారులు గంటల్లోనే నేలమట్టం చేశారు. నిజాంపేట్ ఎర్రకుంటలో అక్రమ నిర్మాణాలు చేపట్టాడని మ్యాప్స్ ఇన్ఫా ఎండి సుధాకర్ రెడ్డిపై ఇరిగేషన్ శాఖ అధికారులు బాచుపల్లి పీఎస్ లో ఫిర్యాదు చేశారు.ఈ నిర్మాణాలను ఇప్పటికే కూల్చేశారు హైడ్రా అధికారులు. మరో వైపు సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పట్టణంలోని సాకి చెరువును పరిశీలించారు హైడ్రా కమిషనర్ రంగనాథ్. ఇప్పటికే చెరువులో 18 అక్రమ నిర్మాణాలను గుర్తించారు. సామాన్య ప్రజలు నిర్మించుకున్న ఇండ్ల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ అధికారులకు సూచించారు కమిషనర్ రంగనాథ్

# ఆర్ ఓ ఆర్ యాక్టు తాసిల్దార్ స్థాయిలో భూ సమస్యల పరిష్కారం!




**త్వరలో అమల్లో తీసుకురానున్న భూ దస్త్రాలు యజమాన్యం హక్కుల ఆర్ఓఆర్ 2024 చట్టానికి సంబంధించిన క్షేత్రస్థాయిలో కీలక సూచనలు ఆదాయం !**

**ఈ అంశంపైనే ఎక్కువ వినతులు ఆర్ ఓ ఆర్ 2024 చట్టం ముసాయిదాపై ఎన్నో సూచనలు క్రోడీకరణ తర్వాత మార్పులు చేర్పులు !**

**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 31(అక్షరం న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అమలులోకి తీసుకు రానున్న భూ దస్త్రాలు యజమాన్యం హక్కులు ఆర్ ఓ ఆర్ 2024 చట్టానికి సంబంధించిన క్షేత్రస్థాయి కీలక సూచనలు ప్రధానంగా తాసిల్దార్ స్థాయిలోనే అధికారాలు ఉండాలని ఎక్కువ మంది నుంచి విజ్ఞాపన వచ్చినట్లు తెలుస్తుంది ఈ మేరకు జులై 2 నుండి 23వ తేదీ వరకు ఆర్ఓఆర్ 2024 చట్టం ముసాయిదాను భూ పరిపాలన ప్రధాన కమిషనర్ వెబ్సైట్లు ఉంచి వివిధ వర్గాల నుంచి సలహాలు సూచనలు అభ్యంతరాలు స్వీకరించారు కలెక్టర్ల ఆధ్వర్యంలో జిల్లాలోనూ ప్రత్యేకంగా చర్చ వేదికలను సమావేశాలు ఏర్పాటు చేసి మేధావులు నిపుణులు ప్రజాప్రతినిధుల నుంచి పలు సలహాలు సూచనలు స్వీకరించారు ఈ క్రమంలో వచ్చిన దరఖాస్తులు అభ్యంతరాలను క్రోడీకరించి ప్రధానమైన వాటిని గుర్తించే పనిని రెవెన్యూ శాఖ చేపట్టింది రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ ధరణి కమిటీ సభ్యులు కోదండ రెడ్డి సునీల్ కుమార్లతో సమావేశమై ఈ అంశంపై చర్చించారు అభ్యంతరాలన్నిటిని పరిశీలించి కొత్త చట్టం లో చేర్చాల్సిన వాటి జాబితాను రూపొందించాలని నవీన్ మిట్టల్ సూచించినట్లు తెలిసింది ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత రెవెన్యూ శాఖ మంత్రి పరిశీలన అనంతరం ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని నిర్ణయించినట్లు సమాచారం ప్రస్తుతం తుది నిర్ణయం తీసుకున్నాక ఆమెకు కొత్త చట్టంలో మార్పులు చేర్పులు చేసే అంశాలు ఉన్నట్లు రెవెన్యూ వర్గాలు తెలిపాయి ముసాయిదాపై ప్రజల నుంచి పెద్ద ఎత్తున సూచనలు అందాయి ప్రధానంగా తాసిల్దార్ స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించే వెసులుబాటు కల్పించాలన్న ఫిర్యాదు ఎక్కువగా వచ్చినట్లు తెలిసింది ప్రతి సమస్యకు జిల్లా కేంద్రం మరియు హైదరాబాదుకు వెళ్లాల్సి రావడం వ్యయ ప్రయాసంగా మారుతుంది అంటూ పలు జిల్లాల నుంచి అభ్యర్థనలు వచ్చినట్లు సమాచారం ధరణి రాక ముందు మండల స్థాయిలోనే ఏ సమస్యకైనా పరిష్కారం లభించేదని అదే తీరులో ఇప్పుడు వీలు కల్పించాలని కోరినట్లు తెలిసింది గతంలో రద్దయిన తాసిల్దారు ఆర్డిఓ జిల్లా కలెక్టర్ సిసిఎల్ ఏ స్థాయిలో రెవిన్యూ కోర్టులను పునరుద్ధరించాలని లేదా వివిధ దశల్లో ల్యాండ్ ట్రిబ్యునల్ లను ఏర్పాటు చేయాలని పలువురు కోరారు ఇనాం అసైన్ ల్యాండ్ భూములు పట్టాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కొన్ని జిల్లాల నుంచి విజ్ఞప్తులు వచ్చాయి ఏదైనా సమస్యపై దరఖాస్తు చేస్తే నిర్ణీత సమయంలో దీని పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని దీనిపై సిటిజన్ చార్టెస్ రూపొందించాలని కొందరు కోరారు రద్దయిన వీఆర్వో వీఆర్ఏలను ఇతర శాఖలో చేర్చి నష్టపోయిన కొందరు తమను తిరిగి రెవిన్యూ శాఖలో కి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు నూతన చట్టంలో లైసెన్స్ సర్వేర్లు సేవలు తీసుకునేలా గుర్తింపు ఇవ్వాలని పలువురు కోరినట్లు తెలిసింది.

## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలి

### చట్టాలపై అవగాహన పెంచుకోవాలి.జడ్జి దుర్గం గణేష్






**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఆగస్టు 31, అక్షరం న్యూస్.**

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ న్యాయ సహాయం అందించడానికి మండల న్యాయ సేవాధికారా సంస్థ పనిచేస్తుందని, న్యాయ సహాయం పొందాలనుకునే వారు సుల్తానాబాద్ కోర్టు లోని లీగల్ సర్వీసెస్ సెల్ ను సంప్రదించవచ్చని తెలిపారు. ప్రతి విద్యార్థిని పాజిటివ్ దృక్పథంతో ఆలోచించి శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. చట్టాలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. అలాగే పలువురు న్యాయవాదులు వివిధ చట్టాల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం పాఠశాల భోజనశాలను పరిశీలించి బోజన ఏర్పాట్లు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని స్పెషల్ ఆఫీసర్ స్వప్న కు సూచించారు. విద్యార్థి జడ్జి గణేష్ విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసి పెన్నులను బహుమతిగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల స్పెషల్ ఆఫేసర్ స్వప్న, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఎజీపి ఆవుల లక్ష్మి రాజం, న్యాయవాదులు ఆకారపు సరోత్తం రెడ్డి, అవునూరి సత్యనారాయణ, నేరెళ్ల శంకరయ్య, బోయినీ భూమయ్య, వేపూరి తిరుపతి, సామల రాజేంద్రప్రసాద్, రుద్రారపు నర్సయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## కేటిపిఎస్ లో 800 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం జరగాలి

### జెన్కో ఛైర్మెన్,డైరెక్టర్ రోనాల్డ్ రోస్ కు వినతిపత్రం అందజేసిన బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి: యెర్రా కామేష్



**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఆగస్టు.31/ అక్షరం న్యూస్:**

కేటీపిఎస్ విస్తరణ జరగాలని తక్షణమే 800 మెగావాట్ల విద్యుత్ సామర్థ్యం కలిగిన రెండు ప్లాంట్లని నిర్మించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ కోరారు. ఈ మేరకు శనివారంజెన్కో ఛైర్మెన్, డైరెక్టర్ రోనాల్డ్ రోస్ ను హైదరాబాద్ లోని విద్యుత్ సౌధలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామికంగా ఉన్న పాల్వంచలో గతంలో ఉన్న పాత ప్లాంట్ ను కూల్చివేయడం, కొత్త ప్రాజెక్టులు లేకపోవడం వంటి కారణాలతో ఆ ప్రాంతం వెనుకబడి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా యాజమాన్యం సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ నిర్మించాలని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఆసుపత్రిలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండేలా చూడాలనీ విజ్ఞప్తి చేశారు. 70 ఏళ్ళ క్రితం నిర్మించిన క్వార్టర్స్ శిధిలావస్థకు చేరుకున్నాయని వాటిలో నివసించడం శ్రేయస్కరం కాదని వివరించారు. కార్మికులు, అధికారుల,.కుటుంబాల భద్రత దృష్ట్యా వారికి నూతనంగా క్వార్టర్స్ నిర్మించి ఇవ్వాలని పేర్కొన్నారు.

## ఎన్ టి పి సి రామగుండం - తెలంగాణలో 10 మంది ఉద్యోగులకు వీడ్కోలు




**జ్యోతి నగర్ ఆగస్టు 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్టీపీసీ రామగుండం తెలంగాణ పవర్ ప్రాజెక్టులో పనిచేస్తున్న పదిమంది ఉద్యో గులు పదవీ విరమణ పొందగా శనివారం ఎన్టిపిసి యాజమాన్యం వారిని ఘనంగా సత్కరించింది.ఎన్ టి పి సి తో వారి శాశ్వత అనుబంధానికి గుర్తుగా మరియు వారి సేవా కాలంలో గడిపిన అందమైన మరియు చిరస్మరణీయ క్షణాలను ఆస్వాదించడానికి టౌన్షిప్లోని అంబేద్కర్ పార్క్లో జనరల్ మేనేజర్ ఎస్ .కె సాహా, తెలంగాణ, మార్గదర్శకత్వంలో ట్రీ ప్లాంటేషన్తో కార్యక్రమం ప్రారంభమైంది. ఉద్యోగుల కుటుంబాలు పార్కులో మొక్కలు నాటారు.

పదవీ విరమణ పొందిన ఉద్యోగులు:



1. చంద్ర –, మేనేజం
%. శ్రీరామ్ సుదర్శన్ స్వామి, డిపై. జనరల్ మేనేజర్, రెన్యూవబుల్ ఎనర్జీ
3. ఈశ్వరయ్య –, ఇంజనీర్ (ఆపరేషన్)
4. శంకరయ్య – ఇంజనీర్ (ఆపరేషన్)
5. ఇలయ్య – ఇంజనీర్ (ఆపరేషన్)
6. శంకరయ్య డి, ఇంజినీర్ (ఆపరేషన్)
7. సత్యనారాయణ –
8. పురుషోత్తం రాజు జి, ఎస్ఆర్. ఇంజినీర్, ఫ్యూయల్ మేనేజ్మెంట్
9. చంద్ర మౌళి ఇంజినీర్
10. పట్నాయకుని ఆదినారాయణ పట్నాయక్, డిపై. జనరల్ మేనేజర్, ఫ్యూయల్ హ్యాండ్.– మెచ్ మెయింట్ ఉదయం జరిగిన ఈ కార్యక్రమంలో

పదవి విరమణ ఉద్యోగుల కుటుంబ సభ్యులందరూ కూడా ఎంతో ఆనందంతో, ఉత్సాహంతో పాల్గొన్నారు.

## ఆదర్శనీయం.. ఈ ఆదర్శ దంపతులు..!

**– మరణాంతరం దేహదానంకు ఎన్టీపీసీ ఇంజినీర్ దంపతులు సత్కరించిన సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు..**

**అభినందించిన ప్రముఖ రచయితలు నలిమెల భాస్కర్, అన్నవరం దేవేందర్**



**జ్యోతి నగర్ ఆగస్టు 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

వైద్య విద్యార్థుల పరిశోధన కోసం... తమ మరణానంతరం మెడికల్ కాలేజీకి తమ దేహాలను దానం చేస్తామని రామగుండం ఎన్టీపీసీ సంస్థలో ఎస్ ఎల్ పీ ఎస్ ఇంజినీర్ జీగురు అయిలయ్య–అరుణాదేవి దంపతులు ప్రకటించారు. కొడుకు, కోడలు తీసుకున్న నిర్ణయాన్ని గౌరవించిన అయిలయ్య వృద్ధ తల్లిదండ్రులు ఓదెలు–కనకలక్ష్మీ కూడా తమ మరణానంతరం నేత్ర, అవయవ, దేహదానం చేస్తామని ప్రకటించారు. ఈ రెండు జంటలు తీసుకున్న ఆదర్శనీయమైన నిర్ణయం అందరికీ స్ఫూర్తినిచ్చింది. అందర్నీ అబ్బురపరిచిన ఈ సంఘటన పెద్దపల్లి జిల్లా రామగుండం ఎన్టీపీసీలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... ఓదెల మండలం కొలనూరుకు చెందిన జీగురు ఓదెలు–కనకలక్ష్మీ దంపతులకు నాగయ్య, అయిలయ్య, రవీందర్, రాంచందర్ నలుగురు కొడుకులతోపాటు కూతురు లక్ష్మీ సంతానం. వీరిలో రెండవ కుమారుడు అయిలయ్య రామగుండం ఎన్టీపీసీ సంస్థలో ఎస్ ఎల్ పీ ఎస్ ఇంజినీర్ గా పని చేస్తున్నారు. గత 36 ఏళ్లుగా విశిష్ట సేవలందించిన అయిలయ్య శనివారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ టౌన్ షిప్ లో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తమ మరణానంతరం నేత్ర, అవయవ, శరీర దానం చేస్తామని జీగురు అయిలయ్య–అరుణాదేవి దంపతులు ప్రకటించారు. ఉద్యోగ విరమణ సందర్భంగా దంపతులు తీసుకున్న నిర్ణయాన్ని సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి సీహెచ్.లింగమూర్తి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, ప్రచార కార్యదర్శి కే.ఎస్.వాసు, పట్టణ కార్యదర్శి బొల్ల చంద్రశేఖర్ అభినందించి, దంపతులకు అభినందన పత్రం అందజేసి శాలువాలతో సత్కరించారు. అనంతరం నేత్ర, అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు. ఇదంతా గమనించిన అయిలయ్య వృద్ధ తల్లిదండ్రులు జీగురు ఓదెలు–కనకలక్ష్మీ కూడా అప్పటికప్పుడు తమ మరణానంతరం నేత్ర, అవయవ, శరీర దానం చేస్తామని ప్రకటించారు. దీనితో ఇదే వేదికపై ఓదెలు–కనకలక్ష్మీ తల్లిదండ్రులకు అయిలయ్య దంపతులు పాదాభివందనం చేశారు. కొడుకు, కోడలును ఆదర్శంగా తీసుకుని, వృద్ధ తల్లిదండ్రులు కూడా శరీర దానం చేయడానికి ముందుకు వచ్చిన తీరు... నేటి దంపతులకు, సమాజానికి చక్కటి స్ఫూర్తి సందేశం ఇచ్చారని, ఉద్యోగ విరమణ సందర్భంగా అయిలయ్య–అరుణాదేవి దంపతులు కూడా తీసుకున్న నిర్ణయం అభినందనీయమని ప్రముఖ కవి, రచయిత, పరిశోధకుడు, బహుభాషావేత్త కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ నలిమెల భాస్కర్, ప్రముఖ కవి, రచయిత అన్నవరం దేవేందర్ తదితరులు కొనియాడారు. సదాశయ ఫౌండేషన్ చేస్తున్న సేవలను కొనియాడారు. ఇదే వేదికపై వృద్ధ దంపతులను సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు పూలమాలలు, శాలువలతో సత్కరించారు. పలువురికి ఆదర్శంగా నిలిచిన రెండు జంటల ఆదర్శ దంపతులను సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి.శ్రావణ్ కుమార్ అభినందించారు.

## స్వేచ్ఛ పేరుతో మోసపోవద్దు... నైతికతే నిజమైన స్వేచ్ఛ"

**జమాతే ఇస్లామి హింద్ మహిళవిభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుండి 30 వరకు దేశవ్యాప్త జాగృతి ఉద్యమం**

**ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మాట్లాడిన జమాఅతె ఇస్లామీ హింద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్**





**ఖమ్మం జిల్లా/ ఖిల్లా /ఆగస్టు.31/ అక్షరం న్యూస్**

నైతికతే నిజమైన స్వేచ్ఛ' మహిళా విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుండి 30 వరకు దేశవ్యాప్త జాగృతి ఉద్యమం నిర్వహిస్తుందని జమాఅతె ఇస్లామీ హింద్ ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్వేచ్ఛ.. అంటే కళ్లెంలేని గుర్రంలా ఇష్టమొచ్చినట్లు జీవించడమా.. లేట్ నైట్ పబ్ కల్చర్.. నచ్చినట్లు ఉండటం.. ఇదే ఇప్పుడు స్వేచ్ఛగా మారిపోయింది. ఎలాంటి హద్దులు లేకుండా ఇష్టమొచ్చినట్లు వ్యవహరించడమే స్వేచ్ఛగా భావిస్తున్నారు. ఈ మితిమీరిన స్వేచ్ఛ ఎలాంటి అనర్థాలకు దారితీస్తుందో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. నైతికత లేని స్వేచ్ఛ సమాజాన్ని ఎటు తీసుకెళుతుందో నిత్యం జరుగుతున్న ఘటనలే నిదర్శనం. నైతికంగా దిగజార్చే స్వేచ్ఛ నిజమైన స్వేచ్ఛ కాదు. స్వేచ్ఛ పేరుతో మన సంస్కృతి, సంప్రదాయాలపై జరుగుతున్న దాడిగా చెప్పొచ్చు స్వేచ్ఛ అనేది నైతికతకు పునాదులు వేయాలే కానీ, అనైతిక కార్యకలాపాలకు కారణం కాకూడదు. నైతిక సరిహద్దులలో ఉండే స్వేచ్ఛ మనిషిక రక్షణ కవచంలా ఉంటుంది. నైతిక పరిధి దాటిన స్వేచ్ఛ ఎన్నో అనార్థాలకు కారణమవుతుంది. మితిమీరిన స్వేచ్ఛతో బ్రతికే వారిపై ఎలాంటి ఆంక్షలు లేవు. వారినెవరూ ప్రశ్నించరు. కానీ నైతిక స్వేచ్ఛపై ఎన్నో ఆంక్షలు పెడుతున్నారు అన్నారు. ఖిల్లా అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్ మాట్లాడుతూ ప్రజలైనా, సమాజమైన, ప్రభుత్వాలైనా నైతిక స్వేచ్ఛకు సంకెళ్లు వేస్తున్నారు. ఇందుకు ఎన్నో ఉదాహరణలు చెప్పుకోవచ్చు. యువతను తప్పుదారిపట్టించే అర్ధనగ్న దుస్తులు ధరిస్తే ఎవరికీ ఎలాంటి అభ్యంతరం లేదు. ఇది అమ్మాయిల స్వేచ్ఛ అని అంతా గొప్పగా చెప్పుకుంటారు. అదే అమ్మాయిలు నైతికంగా, హుందాగా ఉండే హిజాబ్ ధరిస్తే మాత్రం ఎక్కడ లేని అభ్యంతరాలు పుట్టుకొస్తున్నాయి. నైతిక స్వేచ్ఛను పాటించేందుకు సుప్రీంకోర్టు మెట్లెక్కాల్సిన అవసరం ఏర్పడుతుందంటే పరిస్థితి ఎంతలా దిగజారిందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. ఇంద్రనగర్ అధ్యక్షురాలు హుస్సేన్ బీ మాట్లాడుతూ సమాజాన్ని తప్పుదారి పట్టిస్తున్న మితిమీరిన స్వేచ్ఛ అనర్థాల గురించి రాసుకుంటూ పోతే పేజీలు సరిపోవు. ముఖ్యంగా మన సొసైటీలో స్త్రీలు, అమ్మాయిలు, యువతులు స్వేచ్ఛ, సమానత్వం పేరుతో మోసపోతున్నారు. స్త్రీలను డబ్బు సంపాదించే యంత్రంగా, తమ వ్యాపార సామ్రాజ్యాన్ని పెంచుకునే సాధనంగా వాడుకుంటున్నారు. సమాజంలో ప్రబలుతున్న జాడ్యాలను అడ్డుకోవాలంటే స్వేచ్ఛ పేరుతో జరుగుతున్న దాడుల్ని అడ్డుకోవాలి అన్నారు. ఇస్లాంపేట అధ్యక్షురాలు ఖాసిమ షాహిన్ మాట్లాడుతూ క్యాంపెయిన్ లో భాగంగా నైతిక విలువలతో కూడిన స్వేచ్ఛ గురించి అవగాహన కల్పించడానికి మహిళలకు మరియు కాలేజీ విద్యార్థినిలకు ప్రత్యేక సమావేశం నిర్వహించి అవగాహన కల్పిస్తామని అన్నారు, నైతిక స్వేచ్ఛ గురించి, స్వేచ్ఛ పేరుతో జరుగుతున్న మోసాల గురించి కరపత్రాల ద్వారా వివరిస్తామని, నైతిక విలువల్ని ప్రోత్సహించే పలు వీడియో సందేశాలను సోషల్ మీడియాలో ప్రచారం కల్పిస్తామని ఆమె పేర్కొన్నారు. విద్యావంతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జాగృతి ఉద్యమం లోగో ఆవిష్కరించడం జరిగింది. ఈ క్యాంపెయిన్లో పెద్ద ఎత్తున మహిళలు, యువతులు, విద్యార్థినిలు పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షురాలు సమీనా, నుసరత్, హాజీర సదఫ్, నాజియా తబస్సు , ఫర్జానా , నసీమా, జహీరా నూర్జహాన్ ఆరిఫా, ఫాతిమా పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట తృతీయ వార్షికోత్సవం

**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 31:**



మండల కేంద్రంలోని శ్రీమహాదేవ స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీఆభయాంజనేయస్వామి వి గ్రహం ఏర్పాటు చేసి మూడు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శనివారం విగ్రహ దాత బచ్చు చిరంజీవులు కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలతో పాటు అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ పూజారి పిండిప్రోలు శ్రీనివాస శర్మ. మాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్, కోళ్ల రవి, వేదకుమార్, బచ్చు శ్రీధర్, లింగయ్య, గౌరిశంకర్, బి, శ్రీనివాస్, పోషనాథం.వెంకటరమణ, చింతకింది కృష్ణమూర్తి. కోళ్ల రాజు, సంపత్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

## బట్టి విక్రమార్కను సన్మానించిన హరకర వేణుగోపాల్





**జ్యోతి నగర్ ఆగస్టు 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు అరకర వేణుగోపాల్ రావు ఎన్ టి పి సి లోని నివాసానికి శనివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వచ్చారు. రామగుండం నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆయనతో పాట ఐటీ శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు రవాణా శాఖ మంత్రి వర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ సింగరేణి సి - ఎండి శ్రీ బలరాం ఉన్నారు. వారిని శాలువాలతో ఆర్కర వేణుగోపాల్ రావు సత్కరించారు.

## అట్టహాసంగా ముగిసిన ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు విజేతలకు బహుమతులు అందజేత.



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఆగస్టు 31, అక్షరం న్యూస్.**

గత మూడు రోజుల నుండి జరుగుతున్న మండల స్థాయి ఎస్. జి.ఎఫ్. క్రీడా పోటీలు శుక్రవారం అట్టహాసంగా ముగిశాయి. గెలుపొందిన క్రీడాకారులకు పెద్దపల్లి డి.వై.ఎస్.ఓ. సురేష్, జెడ్పిటిసి మినుపాల స్వరూప ప్రకాష్, శాన్వి డిఫెన్స్ అకాడమీ చైర్మన్ మునీందర్, బహుమతులను అందజేశారు. డి.వై.ఎస్ సురేష్ మాట్లాడుతూ చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో చక్కగా రాణించాలని, అందుకు పాఠశాల నిర్వహకులు నిత్యం క్రీడలను నిర్వహించాలని సూచించారు. జెడ్పిటిసి మినుపల స్వరూప ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహించడానికి కొత్త పాలసీ తీసుకురావడం జరుగుతుందని, రానున్న రోజుల్లో క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుందని, తెలిపారు. సాన్వి అకాడమీ చైర్మన్ మునీందర్ మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణం తో తనకు ప్రత్యేక అనుభందముందని,క్రీడాకారులకు బహుమతులు అందించడం సంతోషంగా ఉందని, క్రీడాకారులు ఓటమి గెలుపుకు నాంది గా భావించాలని, సూచించారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు మూస్త్యాల రవీందర్, సెయింట్ మేరీ పాఠశాల ప్రిన్సిపాల్ షో రెడ్డి, సాధన డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ వేముల కిరణ్ ,జోనల్ కన్వీనర్ దాసరి రమేష్, మండల కన్వీనర్ ప్రణయ్, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రసాద్, సంధ్య, ఆసియా, సంపత్ మధుకర్, సత్యం ,ఇక్బాల్, శివ సతీష్, ప్రవీణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాపకశక్తి రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఔషధాన్ని పంపిణీ





**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), ఆగస్టు 31, అక్షరం న్యూస్.**

జ్ఞాపక శక్తిని, రోగ నిరోధక శక్తిని మేధాశక్తిని, పెంపొందించే ఆయుర్వేద ఔషధాన్ని వికాస తరంగిణి వారి ఆధ్వర్యం లో శనివారము పంపిణీ చేశారు.స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన ఔషధ పంపిణీ కార్యక్రమాన్ని సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు ప్రారంభించారు.. చిన్న జీయర్ వారి ఆశ్రమంలోని భవ ఆయుర్వేదకేంద్ర ఆసుపత్రి నుంచి తయారు చేయబడిన ఈ ఔషధం జీరో వయస్సు నుంచి 16 ఏళ్ల వయసు గల పిల్లలకు పంపిణి చేశారు. పరిగడుపున పిల్లలకు ఈ ఔషధం వేయించడం వలన రోగ నిరోధక శక్తి, జ్ఞాపకశక్తి, మేధాశక్తి పెంపొందించబడుతుందని, ఆలోచనలు మెరుగుపరుస్తాయని, అలాగే మాటలు సక్రమంగా రాని వారికి సహాయపడుతుందని వికాస తరంగిణి చీఫ్ కో ఆర్డినేటర్ సాదుల సుగుణాకర్ తెలిపారు. అలాగే ఆటిజం నుంచి కాపాడుతుందని, జీర్ణక్రియను పెంపొందిస్తుందని వివరించారు. ప్రతి నెల పుష్యమి నక్షత్రం ఉన్న రోజున ఈ మందును సేవించాలని పిల్లల సంపూర్ణ ఆరోగ్యం కోసం 21 నెలల పాటు ఈ ఔషధాన్ని ఇవ్వాలని సూచించారు. ప్రతి నెల పుష్యమి నక్షత్రం ఉన్న రోజున స్థానిక శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఈ ఔషధాన్ని పంపిణీ చేయడం జరుగుతుందని చిన్న జీయర్ స్వామి మంగళాశాసనముల తో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుకోరారు.. నాలుగు రోజుల క్రితం భవ ఆయుర్వేద కేంద్రం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమం సదస్సు హైదరాబాదులోని ముచింతల్ ఆయుర్వేద ఆసుపత్రి ఆవరణలో నిర్వహించగా అక్కడికి వచ్చిన చాలామంది ఈ ఔషధం వినియోగించడం వల్ల కలిగిన ప్రయోజనాలను వివరించారు.ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ పోదిల్ల రమేష్, గొట్టం రమేష్,అల్లాడి భగవాన్, పల్లా మహేందర్, పారువెళ్ల రమేష్ శర్మ బత్తిని నరేష్ ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు (08540-230201)

**రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు. ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరుగకుండా అధికారులు, సిబ్బంది ముందస్తు చర్యలు తీసుకోవాలి, మట్టి ఇండ్లలో నివసించకండి,రెండు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,**



**నాగర్ కర్నూల్ ఆగష్టు31 ( అక్షరం న్యూస్ )**

రాబోయే రెండు రోజులు భారీ వర్షాలు పడే అవకాశలు ఉన్నందున వాతావరణ శాఖ రెడ్ ఎలర్ట్ ప్రకటించిన నేపథ్యంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి తూఫానుగా మారినందున నాగర్ కర్నూల్ జిల్లాలో రానున్న 48 గంటల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ రెవిన్యూ, పంచాయతీరాజ్, నీటిపారుదల, విద్యుత్ శాఖల అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందస్తు చర్యల పై వివిధ శాఖలఅధికారులు, సిబ్బందికి తీసుకోవలసిన చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. రెవిన్యూ అధికారులు, పంచాయతీ సెక్రటరీలు స్థానికంగా ఉండాలని ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. చెరువులు కుంటలు తెగిపోవడానికి అవకాశం ఉందనే అంచనా ఉన్న వాటిని గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. రోడ్లు, కల్వర్టుల పై ప్రత్యేక దృష్టి సారించాలని ఒకవేళ తెగిపోయిన, కల్వర్టులు ఓవర్ ఫ్లో అయిన వెంటనే అటువైపు ఎవరు వెళ్లకుండా బారికెడ్ ఏర్పాటు చేసి సిబ్బందిని ఉంచాలని ఆదేశించారు. శిథిలావస్థలో ఉన్న మట్టి ఇళ్లను గుర్తించి కుటుంబాలను వెంటనే ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు.ప్రజలు కూడా అత్యవసరమైతే తప్ప ప్రయాణం చేయడం లేదా బయటికి వెళ్లడం మానుకోవాలని కలెక్టర్ సూచించారు.మత్స్యకారులు మత్స్య వేటకు వెళ్లవద్దని అదేవిధంగా పశువులను మేతకు చెరువులు నదుల వద్దకు వెళ్ళ వద్దని ప్రజలను కోరారు. ముఖ్యంగా కృష్ణ నది పరివాహక సమీప గ్రామాల ప్రజలఅప్రమత్తంగా ఉండాలని సూచించారు.చెరువుల వద్దకు ఎవరూ వెళ్ళవద్దని సూచించారు.తుఫాను వల్ల ఏదైనా సమస్యలు వస్తె కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేసి సహాయం పొందాలని సూచించారు. తూఫాన్ కంట్రోల్ రూమ్ నెం.08540-230201 తోపాటు ఆయా మండలాల తహసిల్దార్లకు ఫోన్లు చేయాలని సూచించారు.అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అత్యవసర పరిస్థితులను అంచనాలు వేస్తూ ప్రజల ఆస్తి ప్రాణాలను కాపాడాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్లు కే సీతారామారావు, దేవ సహాయం, ఆయా శాఖల అధికారులు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించండి

**ఖని కి వచ్చిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు వినతిపత్రం ఇచ్చిన ఏఐటియుసి అద్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య.**

**జ్యోతి నగర్ ఆగస్టు 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**




సింగరేణి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శనివారం గోదావరిఖని కి వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పేర్కొన్నారు. సింగరేణి లో కార్మికుల సమస్యలు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్నాయని వాటిని పరిష్కరించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సింగరేణి యాజమాన్యం కు తగు ఆదేశాలు జారీ చేయాలని కోరడం జరిగిందని ఆయన తెలిపారు. ముఖ్యంగా పెర్క్స్ (అలవెన్సులు) లపై ఆదాయపు పన్నును కోల్ ఇండియా లో అధికారులకు, కార్మికుల కు మరియు సింగరేణి లో అధికారులకు చెల్లిస్తున్నారని, కానీ సింగరేణి లో కార్మికుల కు చెల్లించడం లేదని, ఈ వివక్షను దృష్టిలో ఉంచుకుని, కోల్ ఇండియా అధికారులు, ఉద్యోగులు మరియు సింగరేణి అధికారులతో సమానంగా పెర్క్స్ లపై ఆదాయపు పన్నును రీయింబర్స్ చేయమని సింగరేణి మేనేజ్‌మెంట్‌ను ఆదేశించాలని ఆయన కోరారు. అదేవిధంగా సింగరేణి కార్మికులకు 250 చదరపు గజాల ఇంటి స్థలాన్ని కేటాయించి, వారి స్వంత గృహాలను నిర్మించుకోవడానికి బ్యాంకు రుణాలను ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో లాభాల్లో వాటా కార్మికులకు 32 శాతం చెల్లించడం జరిగిందని, యాజమాన్యం ఈ ఆర్థిక సంవత్సరంలో 2023-2024 లో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తిని సాధించడంతో పాటు, లాభాలను ఆర్జించడం జరిగిందని కనుక కార్మికుల శ్రమను పరిగణనలోకి తీసుకుని, లాభాల్లో వాటా 35 శాతం కి పెంచి ఇచ్చే విధంగా సింగరేణి కి తగు ఆదేశాలు జారీ చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా తెలంగాణ జెన్‌కో చాలా కాలంగా సింగరేణి కి వేల కోట్ల రూపాయల బకాయులు ఉన్నాయి, దీని వల్ల సింగరేణి కి బకాయిలు వసూలు కాక ఆర్థిక సంక్షోభం ఏర్పడి గనులలో యంత్రాలు మరియు ఇతర అభివృద్ధి పనులలో పెట్టుబడి పెట్టలేకపోతున్నదని, దీని ఫలితంగా ఉత్పత్తి కార్యకలాపాలు విస్తరించలేదని ఆయన అన్నారు, కనుక సింగరేణి కి జెన్ కో నుంచి బకాయిలు ఇప్పించాలని ఆయన కోరారు. సింగరేణి లో కార్మికులు ప్రతి సంవత్సరం బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడంతో పాటు బొగ్గు సెస్, వివిధ పన్నులు మొదలైన వాటి రూపంలో ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా సహకరిస్తున్న తెలంగాణ లో ఉన్న ఏకైక అతి పెద్ద ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి ని పరిగణనలోకి తీసుకుని, పెండింగ్ లో ఉన్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆయన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు ఇచ్చిన వినతి పత్రం లో కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీనివాస్, ఏఐటియుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్, దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దెల దినేష్ తో పాటు ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి విచారణ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ డి రాజేష్ బాబు.**



**నాగర్ కర్నూల్ ఆగష్టు 31(అక్షరం న్యూస్ )**

పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి విచారణ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు సూచించారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా కోర్టు హాల్లో జిల్లాలో పెండింగ్ క్రిమినల్ కేసుల పరిష్కారానికి న్యాయమూర్తులు, పోలీసు, ఎక్సైజ్ శాఖల అధికారులతో జిల్లాస్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యామూర్తి డి రాజేష్ బాబు మాట్లాడుతూ. జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలో ఉన్న కేసులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.కేసులు పెండింగ్ లో ఉండకుండా చూడాలన్నారు. తక్కువ సమయంతో కూడిన డేట్ లు ఇచ్చి కేసులు పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు హై కోర్టు లో బెంచీ మీద రోజూ 30 కేసులను పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. తన దగ్గరకు వచ్చిన కేసులను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని ఆయన చెప్పారు. విచారణ అధికారులు కోర్టులో ఉన్న పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విచారణ అధికారులు విధిగా హాజరయ్యేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ అధికారులఆదేశించారు. జిల్లాలో క్రిమినల్ కేసులు 7654 కేసులు పెండింగ్లో ఉన్నాయని వాటి పరిష్కారానికి పోలీసు ఎక్సైజ్ అధికారులు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. డియో కాన్ఫరెన్స్ ద్వారా పరిష్కరించే కేసులకు సంబంధిత విచారణ అధికారులు హాజరుకావాలని ఆదేశించారు. కేసుల పరిష్కారానికి విచారణ అధికారుల పాత్ర కీలకమని అందుకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి సాధ్యమైనంత త్వరగా కేసుల పరిష్కారానికి ప్రత్యేక సర్వ చూపాలన్నారు. కల్వకుర్తి నాగర్ కర్నూల్ అచ్చంపేట కోర్టులో అధికంగా పెండింగ్ ఉన్న కేసుల వివరాలను ఆయా న్యాయమూర్తులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ అధికారులు పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సాధ్యమైనంత త్వరితగతిన పెండింగ్ కేసులను పరిష్కరిస్తూ వాటి సంఖ్య తగ్గించేందుకు ప్రణాళిక బద్ధంగా పనిచేయాలని ఆయన పేర్కొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో మొదటిసారి నిర్వహించిన లోక్ అదాలత్ ద్వారా 2000 కేసులు పరిష్కారం అయ్యాయని, కానీ గత జాతీయ లోక్ అదాలత్ ద్వారా అధికారులు, న్యాయమూర్తుల సమిష్టి కృషితో 16 వేల కేసులను పరిష్కరించడం జరిగిందని, సెప్టెంబర్ 28న చేపట్టనున్న జాతీయ లోక్ అదాలత్ ద్వారా 17వేల కేసుల పరిష్కారమయ్యేలా అధికారులు చొరవ తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ సబిత మాట్లాడుతూ...జిల్లాలో అత్యధికంగా పిటీ కేసులు పెండింగ్లో ఉన్నాయని వాటి పరిష్కారానికి పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. పోలీస్ స్టేషన్లో నమోదైన కేసులవారీగా పరిష్కారానికి విచారణ అధికారులు తమ బాధ్యతగా విచారణ సమయంలో హాజరుకావాలని సూచించారు.ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్స్ సివిల్ జడ్జ్ పి మౌనిక, మొదటి జూనియర్ జడ్జ్ కే మమతారెడ్డి, రెండవ జూనియర్ జడ్జ్ కుమారి శ్రీనిధి, జిల్లా ఎక్సైజ్ అధికారిని గాయత్రి, డీఎస్పీలు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ఎక్సైజ్ పోలీస్ శాఖల సిఐలు ఎస్సైలు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముచ్చర్లలో సిఎం సహాయ నిధుల చెక్కుల పంపిణీ

**కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వంగ అరుణీత్ రెడ్డి**

**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఆగస్ట్ 31 (అక్షరం న్యూస్)**





గంభీరావుపేట ముచ్చర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వంగ అరుణిత్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులతో కలిసి గ్రామ నికి చెందిన ఎన్ రవళి.సత్యవ్వకు సిఎం సహాయ నిధి చెక్కును పంపిణీ చేశారు.ఇ సందర్భంగా వారు మాట్లాడుతూ,గత పదేండ్ల కెసిఆర్ పాలనలో నిరుపేదలను పట్టించుకోలేదు. కాంగ్రెస్ ప్రజా పాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడు నెలల్లోనే ఎన్నో అభివృద్ధి పనులు ఎన్నో సంక్షేమాలను ఈ రాష్ట్ర ప్రజల ముందు పెడుతుంటే అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిన ప్రకారం ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారంటీ పథకాలు ఒకపక్క అమలు చేస్తూ ఇలాంటి బడుగు బలహీన నిరుపేదలకు అండగా నెనున్నా అంటు భరోసా కల్పిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గున్నాల బాల గౌడ్. గుమ్మల రాజయ్య.కుంట రాజయ్య.కుంట రాజ మల్లయ్య.యాడారపు పోచయ్య. యాడారపు మల్లయ్య.చెల్లాపూర్ ముత్తయ్య.నక్క రాజయ్య.కుంట వినోద్.తదీతరులు పాల్గొన్నారు.

# మంత్రివర్యులు మా మొర ఆలకించండి

## ఐలయ్య యాదవ్



ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 31(అక్షరం న్యూస్)

శనివారం రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క , రాష్ట్ర ఐటీ , పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దూదిళ్ళ శ్రీధర్ బాబు ని మరియు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని , పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు ని , రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ని మరియు పెద్దపల్లి ఎంపీ గడ్డ వంశీకృష్ణ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి బొకే అందజేసి తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి కృషి చేయాలని వినతి పత్రం ఇచ్చిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ మరియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్. ఈ కార్యక్రమంలో నూనె రాజేశం , మాడ నారాయణరెడ్డి , దబ్బెట చంద్రకళ , లలిత ఠాగూర్ , గోగుల రాజిరెడ్డి , కందుల సదాశివ్ , సిలివేరి సుధాకర్ , సంటి నర్సక్క ,కరాటే సీతక్క తదితరులు పాల్గొన్నారు...

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి...

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఖమ్మం/తల్లాడ ఆగస్టు 31 (అక్షరంన్యూస్)



ఖమ్మం : రాబోయే రెండు మూడు రోజుల పాటు కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపిందని కావున ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రజలకు సూచించారు. అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయవద్దని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలకు కావాల్సిన ఏర్పాట్లను సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు ఏదైనా ఇబ్బందులు ఉంటే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితిని అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు.

# ఉత్తమ సేవలతో ప్రతి ఉద్యోగికి గుర్తింపు

## జనగామ ఆర్డీవో కొమురయ్య



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 31

ఉత్తమ సేవతో ప్రతి ఉద్యోగికి గుర్తింపు లభిస్తుందని,ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ అనేది తప్పనిసరి అని జనగామ ఆర్డీవో కొమురయ్య అన్నారు. రఘునాథపల్లిలో తహాసీల్దార్ గా విధులు నిర్వర్తించిన పురం యుగెందర్ శనివారం పదవి విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్డీవో ముఖ్య అతిథిగా హజరై మాట్లాడుతూఉద్యోగంలో ఉన్న ప్రతి ఒక్కరికి బదిలీలు,పదవి విరమణలు సహజమని,అందుకు బాధపడకుండా ఆస్వాదించాలని అన్నారు. పదవిలో ఉన్న సమ యంలో ఉద్యోగలతో కలవిడిగా ఉంటు అంకిత భావంతో పని చేస్తే ప్రజల మన్ననలు ఎప్పుడు పొందు తారని ఆ కోవకు చెందిన వ్యక్తి తహాసీల్దార్ పురం యుగేందర్ అని కొనియాడారు. తహాసీల్దార్ గా రఘునాథపల్లిలో పది నెలలు మాత్రమే విధులు నిర్వర్తించిన యుగేందర్ భూ సమస్యలు పరిష్కరించడంలో తనదైన శైలిలో ఎంతో పారదర్శకతను పాటించి పేద రైతులకు భూసమస్యలు లేకుండా ప్రత్యేక చొరవ తీసుకొని న్యాయం చేసిన తహాసీల్దార్ అభినందనీయుడని అన్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ భూ సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేందుకు తహాసీల్దార్ యుగేందర్ సలహాలు, సూచనలు చేసి రైతుల పక్షాన నిలిచాడనిఅన్నారు, తహాసీల్దార్ పదవి విరమణ పొందడం భాధకరంగా ఉందని వారన్నారు. పదవి విరమణ పొందిన తహాసీల్దార్ ఆయురారోగ్యాలతో, ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఆనంతరం తహాసీల్దార్ కు పూలమాల వేసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సత్కరించి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గార్లపాటి శ్రీనివాస్,జనగామ రూరల్ సీఐ శ్రీనివాసరెడ్డి,ఎస్సై నరేష్ యాదవ్,తాజా మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మి, మాజీ జెడ్పిటిసి మారుజోడు రాంబాబు, మాజీ సర్పంచ్ పోకల శివకుమార్, డిప్యూటీ తహసిల్దార్ విమల, ఆర్ఐలు శరత్,శ్రీనివాస్,సీనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్, సర్వేయర్ మహేందర్, నాయకులు మేకల నరేందర్, గవ్వాని నాగేశ్వర్రావు, లోనే శ్రవణ్ కుమార్,చెంచు రమేష్, గొరిగె రవి,గాదె రమేష్, హుస్సెన్ నాయక్,వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, రైతులువివిధ పార్టీల నాయకులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్

## అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్..



ఖమ్మం /తల్లాడ ఆగస్టు 31 (అక్షరంన్యూస్ )

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ శాఖ మన్ననలు పొందారని పోలీస్ కమిషనర్ కొనియాడారు. రిటైర్ మెంట్ తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని, మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు..సిహెచ్.వెంకటేశ్వర్లు, ఎస్ఐ కె. వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ వి. రామారావు, ఏఎస్ఐ డి.వి. నారాయణ, ఏఎస్ఐ షేక్. బీజాపూర్ ఫరూక్, ఏఆర్ఎస్ఐ టి. వెంకటేశ్వర్లు, హెచ్ సఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు, ఆర్ ఐ ఏసీపీ సుశీల్ సింగ్, ఆర్ ఐ కామరాజు , రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వేంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# హైడ్రాను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలి...

## విశ్వ జంపాల విశ్వ సమాజం వ్యవస్థాపకులు...



మహబూబాబాద్ /గార్ల /ఆగస్టు 31/అక్షరం న్యూస్...

ప్రభుత్వ భూముల పరిరక్షణ ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన హైడ్రాను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల అన్నారు. విశ్వ సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న విశ్వ జంపాల, మరియు వివిధ పార్టీల నేతలు, వక్తలు ముక్తకంఠంతో రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రాను అమలు చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గార్ల మండల కేంద్రంలోని విశ్వ జంపాల న్యాయవాద కార్యాలయంలో శనివారం నాడు విశ్వ సమాజం ఆధ్వర్యంలో హైడ్రాను స్వాగతిస్తూ రౌండ్ టేబుల్ సమావేశం విశ్వ సమాజం కో కన్వీనర్ గిన్నారపు మురళీతారకరామారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ పార్టీల నేతలు వక్తలు మాట్లాడుతూ, ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న హైడ్రా ఏర్పాటు నిర్ణయాన్ని అభినందించారు, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ భూములను చెరువు భూములను నాలాల భూములను అధికారం అండతో ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపట్టిన అక్రమార్కులపై, వారికి అనుమతులు ఇచ్చిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అక్రమ నిర్మాణాలన్నింటిని వీలైనంత త్వరగా తొలగించాలని, చెరువులు కుంటలకు కబ్జాదారుల నుండి స్వేచ్ఛాయుత రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. భూకబ్జాదారులు స్వపక్షమైన విపక్షమైన వదలొద్దని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హైడ్రా ఏర్పాటు సాహసోపేతమైన నిర్ణయం అని పేర్కొంటూ, రాష్ట్రవ్యాప్తంగా భూకబ్జాదారుల కబంధహస్తాల నుండి భూములను విడిపించాలని డిమాండ్ చేశారు. చెరువుల నాలాల భూములను పరిరక్షించడం వల్ల భవిష్యత్తులో రాబోయే వరద ముంపుల నుండి ప్రజలను రక్షించవచ్చు అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల చెరువులు కుంటలు జలవనరుల భూములను సర్వే చేయించి ల్యాండ్ మార్కింగ్ చేస్తూ రక్షణ వలయాలను ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వ భూముల చెరువు భూముల పరిరక్షణకు ప్రజల మద్దతు ఎప్పటికీ ఉంటుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలందరూ పెద్ద ఎత్తున తమ తమ ప్రాంతాలకు హైడ్రాను స్వాగతించాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో విశ్వ సమాజం వ్యవస్థాపకులు విశ్వ జంపాల, సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు, గార్ల మండల మాజీ వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్, టిఆర్ఎస్ గార్ల మండల అధ్యక్షులు గంగావతి లక్ష్మణ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి కృష్ణ, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పానుగంటి రాధాకృష్ణ, బిజెపి నాయకులు అజ్మీర రాము, టీజేఎస్ నాయకులు ఎడ్ల రాజేందర్, విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు పోలోజు వెంకన్న, వాయిద్య కళాకారుడు ఇమ్మడి వెంకన్న, అంబేద్కర్ యువజన సంఘం గార్ల మండల నాయకులు దేశపాక మురళి, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# త్రాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

## వర్షాకాలంలోనే తాగునీటికి కష్టాలు రంగు మారిన మిషన్ భగీరథ నీటి సరఫరా

రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ ఆగస్టు31(అక్షరం న్యూస్)





గంభీరావుపేట మండలం నర్మాల గ్రామంలో తాగునీటి కటకట మొదలైంది. దాదాపు నెల రోజుల నుండి నీటి సరాపర తగినంతగా రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామంలో ఉన్న బోర్ల మోటర్లు కాలిపోవడంతో వాటిని రిపేరు చేయడం లేదు మిషన్ భగీరథ నీరు రంగు మారి రావడంతో చర్మ వ్యాధులు ప్రబలుతున్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గ్రామబావిలో నీళ్లు సరిపడా ఉన్న గ్రామపంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు మండిపడుతున్నారు. ముఖ్యంగా 6వ 8వ వార్డు ప్రజలు త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందుల ఎదుర్కొంటున్నామని ఖాళీ బిందెలతో మహిళలు నిరసన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో నీటి సమస్యను తీర్చాలని ప్రజలు రోగాల బారిన పడక ముందు తగు జాగ్రత్తలు తీసుకోవాల కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ధ్యానబోయిన బాలలక్ష్మి,తొట్ల రాజవ్వ పిట్ల ఎల్లవ్వ పిట్ల బాలరాజువ్వ పిట్ల భారతవ్వ పొడలా మేఘమాల ధ్యానబోయిన నరసవ్వ చిలుక దేవవ్వ తొట్ల లత బొంగు సత్తవ్వ బొంగు నీలిమ తదితరులు పాల్గొన్నారు. మహిళలు ఖాళీ బిందెలతో నిరసన.

# నిర్మాణ పనుల్లో నాణ్యత లోపిస్తే సహించను

## ప్రజాసమస్యలకు శాశ్వత పరిస్కార దిశగా అడుగులు వేస్తున్నాం....నియోజకవర్గంలో పక్కా రహదారులు, డ్రైనేజి వ్యవస్థను పటిష్టం చేస్తున్నాం....

## రూ. 1కోటి 83.20 లక్షల పనులకు శంకుస్థాపన చేసిన కొత్తగూడెం ఎమ్మెల్యే: కూనంనేని సాంబశివరావు



భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ ఆగస్టు.31/ అక్షరం న్యూస్

సుదీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అడుగులు వేస్తున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం పట్టణ పరిధిలోని పలు వార్డ్ లలో రూ.1 కోటి 83.20 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ ల నిర్మాణానికి కూనంనేని శంకుస్థాపన చేశారరు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, బస్తీల్లో పక్క రహదారులు, డ్రైనెజి నిర్మాణాలపై ప్రత్యేక ద్రుష్టి సారించినట్లు తెలిపారు. వివిధ పథకాలు, గ్రాంట్ల ద్వారా ఇప్పటికే అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, మరికొన్ని పనులకు సంబంధించి నిధుల మంజూరికోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించినట్లు చెప్పారు. నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అభివృద్ధి పనులు నాణ్యత లోపిస్తే ఉపేక్షించేదిలేదని అధికార యంత్రాంగం నిత్యం పనులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులు అధికారులతో పాటు ప్రజలు దృష్టిసారించాలనీ కోరారు. అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి, నిర్ణయాలతో నియోజకవర్గంలో సమస్యలన్నీ పరిష్కరించుకుందామని, అభివృద్ధిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎమ్మార్వో వివేక్ , మున్సిపల్ డి.ఈ, పబ్లిక్ హెల్త్ డి.ఈ, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. కె. సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు, సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబా, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఉప్పుశెట్టి రాహుల్, డి సుధాకర్, గుండాల నాగరాజు, సీపీఐ నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు, ముత్యాల కిరణ్, మన్యం వెంకన్న, ఎస్.కె. లాల్ పాషా, జకరయ్య, వైఎస్ గిరి, వలపు యాకయ్య, కొంగర అప్పారావు బానోత్ రంజిత్, ఎస్.ఏ రెహమాన్, కరీం, ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్, విజయ్, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతి వర్ధన్, విజయ్, వీరకుమార్, మున్సిపల్, రెవెన్యూ, ఎలక్ట్రికల్, పబ్లిక్ హెల్త్, డి.ఈలు, ఏ.ఈలు, మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రేపు గోదావరిఖని లయన్స్ క్లబ్ స్ఫూర్తి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

జ్యోతి నగర్ ఆగస్టు 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

సెప్టెంబర్ 2, సోమవారం రోజున నిరుపేదలకు ఉ:.9.00 గం.ల నుండి మ. 1.00 గంట వరకు లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని స్ఫూర్తి ఆధ్వర్యాన రేకుర్తి కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరము మరియు ఉచిత కంటి ఆపరేషన్ శిబిరము ఆర్యవైశ్య భవన్ నందు అడ్డగుంట పల్లి గోదావరిఖనిలో నిర్వహి స్తున్నామని క్లబ్ అధ్యక్షుడు నార్ల ప్రసాద్ కార్యదర్శి ఎం శ్రీధర్ కోశాధికారి కోదాడి ప్రవీణ్ తెలిపారు. శిబిరానికి వచ్చే వారు ఈ క్రింది విషయాలను గమనించగలరు. తెల్లరేషన్ కార్డు, ఆధార్ కార్డు తీసుకురాగలరు డాక్టర్ల పరీక్ష అనంతరం ఆపరేషన్ అవసరమైన వారిని అదే రోజు కరీంనగర్ రేకుర్తి ఆసుపత్రికి తీసుకువెళ్తారు. కావున మీ వెంట దుప్పటి, ప్లేటు, గ్లాసు తీసుకుని రాగలరు. ఆపరేషన్ కి 30మంది కంటే ఎక్కువ పేషెంట్లు ఉన్నట్లయితే మిగిలిన వారిని మరొక తేదీలో తీసుకు వెళ్తారు. 30 మంది పేషెంట్లతో పాటు అటెండెంట్ గా 15 మందికి మాత్రమే అనుమతి. గోదావరిఖని నుండి రేకుర్తి కి మరియు తిరిగి వీరిని గోదావరిఖనికి తీసుకురావడం రేకుర్తి ఆసుపత్రి వారి బస్సు పూర్తిగా ఉచితంఆసుపత్రిలో ఉన్నన్ని రోజులు పేషెంట్ కు మరియు అటెండెంట్ కు ఉచిత భోజన సదుపాయం కలదు. కంటి అద్దాలు మరియు మందులు ఉచితంగా ఇస్తారు శిబిరానికి వచ్చేవారు ఆపరేషన్ తప్పనిసరి అని డాక్టర్లచే నిర్ధారణ జరిగినప్పుడు అదే రోజు వారితో పాటుగా వారి యొక్క బస్సులో ప్రయాణించే విధంగా పేషెంట్లు సిద్ధమై రావాలి. ఈ పోస్ట్ ను మీకు తెలిసిన వారందరికీ మరియు మీయొక్క వాట్సప్ గ్రూపు మరియు పోస్ట్ చేసి ప్రచారం చేయగలరు. నిరుపేదలకు వైద్యసాయం అందించి మీరూ ఈ స్వచ్ఛంద సేవలో పాత్రులు కాగలరని పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం : 90522909: 9849427558: 9701348999 ఈ నెంబర్లకు ఫోన్ చేయాలని కోరారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన గుర్రం శ్రీనివాసరావు..

ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 31 (అక్షరంన్యూస్)

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గుర్రం శ్రీనివాసరావు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. శనివారం తల్లాడ మండలంలోని పాత పినపాక గ్రామంలో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పంపించిన చెక్కులను ఆయన చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్య బారిన పడిన కుటుంబాలకు ఆర్థికంగా ఆసరాగా ఉండేందుకు ఈ చెక్కులను ప్రభుత్వం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తుందని వెల్లడించారు. రుణమాఫీ కానీ రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని, అర్హులైన ప్రతి ఒక్క రైతుకి రుణమాఫీ అందిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, గ్రామ కాంగ్రెస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## మేడిపల్లి ఓసి లో జల విద్యుత్ కేంద్ర స్థాపనకు పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి



**జ్యోతి నగర్ ఆగస్టు 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

మూసివేసిన సింగరేణి మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గనిలో నిండిన నీళ్ల ద్వారా జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి సాధ్యాసాధ్యాలను రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పరిశీలించారు. శనివారం రామగుండం నియోజకవర్గ పర్యటనకు వచ్చిన ఆయన మేడిపల్లి ఓసిపి బొగ్గు గని సందర్శించారు. అక్కడ వ్యూ పాయింట్ నుంచి నీళ్లు నిండిన బొగ్గు గని చూశారు. విద్యుత్ ప్రాజెక్టుకు సంబంధించిన డిజైన్ ఆయన పరిశీలించారు. సింగరేణి సంస్థ సీఎం డి బలరాం నాయక్ హైడల్ ప్రాజెక్టు గురించి ఆయనకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గడ్డ వంశీ మంత్రి శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ వీపు లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యే మక్కాన్సింగ్ విజయ రమణారావు గడ్డం వివేక్., గడ్డం వినోద్ ప్రభుత్వ సలహాదారు ఆర్కర వేణుగోపాల్ మినిమం వేజ్ బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్ పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న



**జఫర్ గడ్,ఆగష్టు31, అక్షరంన్యూస్ :**

సమాజంలో అన్ని దానాల కన్న అన్నదానం మిన్న ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు చిట్టి మల్ల కృష్ణమూర్తిశనివారం మండల కేంద్రమైన జఫర్ గడ్ లో వేల్పుగొండ లక్ష్మీ నరసింహస్వామి దర్శించుకుని వచ్చిన భక్తుల సౌకర్యార్థం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై వారు మాట్లాడుచూ అన్నదానం వంటి పవిత్రమైన కార్యక్రమం మరొకటి లేదని పేర్కొన్నారు. గత రెండు సంవత్సరాల నుండి గుట్టపైకి ఎక్కిన భక్తుల కోసం జఫర్గడ్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో భక్తులకు శ్రావణమాసంలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమని సేవా కార్యక్రమాల్లో ఆర్యవైశ్యులు ఎప్పుడు ముందంజలో ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం నాయకులు పాలకుర్తి రాజయ్య బోనగిరి శ్రవణ్ కుమార్. రమేష్ మణికాంత్ గందె సీతారాములు. అంచురి యుగేందర్ నాగరాజు హరి శంకర్ సోమేశ్వర్ రేవూరి శ్రీనివాస్ కమల అనూష శ్రావ్య ధనలక్ష్మి వాసవి పాల్గొన్నారు.

## విశ్రాంత పోలీసు అధికారుల సంక్షేమ సంఘం సమావేశం..



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 31( అక్షరంన్యూస్)**

నూతన కార్యాలయం ఆవరణ ఖమ్మంలో విశ్రాంత పోలీసు అధికారుల సంక్షేమ సంఘం సమావేశము అధ్యక్ష కార్యదర్శులు ఆర్ రాధాకృష్ణమూర్తి రుద్ర వెంకటనారాయణల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఎస్పి టీ జనార్ధన్,రిటైర్డ్ అడిషనల్ ఎస్పీలు ఎస్ వి ప్రతాపరెడ్డి, బి అశోక్ కుమార్, రిటైర్డ్ డిఎస్పి కే నరసయ్య, వ్యవస్థాపక అధ్యక్షులు హకీమ్ ఇంకా రిటైర్డ్ సిఐలు ఎస్సైలు ఏఎస్ఐలు మొత్తం 70 మంది కార్యనిర్వాహక సభ్యులు సమావేశం నిర్వహించారు. కార్యాలయ ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారు చేసి ముఖ్యుల చేత నూతన కార్యాలయాన్ని ప్రారంభించాలని, సంఘ సభ్యుల సంక్షేమానికి అన్ని మౌలిక వస్తువులు సమకూర్చుకోవాలని నిర్ణయించారు. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న కార్యవర్గం ప్రశంసనీయంగా పనిచేస్తున్నందున ఇదే కార్యవర్గాన్ని కొనసాగించాలని ఏకగ్రీవంగా ఆమోదించారు. సంఘం అభివృద్ధిలో భాగంగా టీ జనార్ధన్ రిటైర్డ్ ఎస్పీ మైక్ సెట్ ను రిటైర్డ్ ఎస్సై న్యాయవాది వి. వెంకటేశ్వరరావు కంప్యూటర్, ప్రింటర్ను రిటైర్డ్ సిఐ శ్రీ బాబురావు కార్యాలయానికి కావలసిన కుర్చీలు, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ బి. అశోక్ కుమార్ 10 వేలు, శివాజీ రిటైర్డ్ ఏఎస్ఐ రూపాయలు 5వేలు నగదు రూపంలో వితరణగా అందజేసినారు. విశ్రాంత పోలీసు అధికారులు జీవన ప్రమాణ పత్రాలు ప్రతి సంవత్సరం పంపవలసి ఉన్నందున అసోసియేషన్ కార్యాలయంలో ఐరిష్ కెమెర, వేలి ముద్రల పరికరాన్ని సమకూరుస్తానని రిటైర్డ్ సిఐ కె వెంకటేశ్వర్లు వాగ్దానం చేశారు. క్రితంలో సంఘ అభివృద్ధికి విరాళాలిచ్చిన అధికారుల%శీ%దరికీ పేరుపేరునా ఈ సందర్భంగా అభినందించారు. సంఘం కార్యాలయాన్ని తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కస్తాల సత్యానారాయణ, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస రావు సందర్శించి అందరికీ శుభాభివందనములు తెలియజేశారు. త్వరలో నిర్మాణం కాబోయే జేపీసీలో కూడా అసోసియేషన్ భాగస్వామ్యం కావాలని కోరారు.

## ఉప్పల వెంకటేశ్వర్ల కుటుంబ సభ్యులను పరామర్శించిన సి ఎండి



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 31 అక్షరం న్యూస్**

రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని ఓసిపి టు ఫిట్టర్ ఉప్పల వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను సీటు 199 క్వార్టర్ లో శనివారం రాత్రి సింగరేణి సి ఎండి నునావత్ బలరాం నాయక్ పరమాల్సించి వెంకటేశ్వర్ల చిత్రపటానికి పూలమాలు చేసి నివాళులర్పించారు. ఇటీవల ఓసిపి -2 ప్రమాదంలో మట్టి కూలి ఉప్పుల వెంకటేశ్వర్లు మృతి చెందారు. తన కుటుంబ సభ్యులను కంపెనీ నుండి వచ్చే బెనిఫిట్స్ అన్ని వచ్చాయని వివరాలు అడిగి తెలుసుకున్నారు. తన కుటుంబ సభ్యులను తగిన న్యాయం చేస్తామని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జిఎం రాధాకృష్ణ, ఎస్ ఓ టు జిఎం గుంజపడుగు రఘుపతి ,టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి, ఆర్జీ టూ ఎస్ ఎస్ ఓ వీరారెడ్డి,ఏఐటియుసి నాయకులు వైవి రావు, ఐ ఎన్ టి యు సి నాయకులు రామిండ్ల మనోహర్, దుండె రాజేందర్, బత్తుల రమేష్, సందెల కుమారస్వామి,శ్రీనివాస్, నాగేల్లి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# వసతుల తోనే కేసుల సత్వర పరిష్కారం

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి / ( అక్షరం న్యూస్ ) ఆగస్టు, 31:**



న్యాయవాదులకు వసతుల కల్పనతోనే కేసులు సత్వరమే పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని రాష్ట్ర హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద అన్నారు. శనివారం హైకోర్టు జడ్జి జిల్లాకు విచ్చేసి కోర్ట్ లో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా జిల్లా న్యాయమూర్తులు, న్యాయవాదులు తో కలిసి కోర్ట్ ఆవరణలో మొక్కను నాటారు. మహిళ బార్ అసోసియేషన్ ను ప్రారంభించి సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. రక్త దాన శిబిరాన్ని ప్రారంభించి తదనంతరం సందర్శకుల కొరకు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు ను ప్రారంభించడం గాక స్వయంగా వైద్యులచే పలు పరీక్షలు చేయించుకున్నారు. కోర్ట్ ఆవరణ లో ఏర్పాటు చేసిన బ్యాట్మెంటన్ కోర్ట్ ను ప్రారంభించి బార్ అసోసియేషన్ సభ్యులతో క్రీడలో పాల్గొన్నారు. మహిళల కొరకు ఏర్పాటు చేసిన రెస్ట్ రూమ్ ను, బారు అసోసియేషన్లో ఏర్పాటుచేసిన ఈ లైబ్రరీ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా బార్ అసోసియేషన్ హాల్లో ఎలగందుల చంద్ర ఋషి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ న్యాయమూర్తులకు, న్యాయవాదులకు మధ్య మంచి సత్సంబంధాలు ఉన్నప్పుడే కోర్టులో కక్షిదారులకు సజావుగా న్యాయం జరుగుతుందన్నారు. జనగామ కోర్టులో పర్యటించి ఒకేసారి పలు అభివృద్ధి పనులలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. న్యాయవాదులు పలు సమస్యలను విన్నవించగా ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్లిన్యాయవాదుల సమస్యలను నెలలోగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జనగామ బార్ అసోసియేషన్ లో ఏమైనా సమస్యలు, అవసరాలు ఉంటే తన వంతు సహాయం చేస్తానన్నారు. న్యాయవాదులు కలిసికట్టుగా పనిచేసి కక్షిదారులకు త్వరితగతిన న్యాయం చేకూరేలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాదులు కలిసి తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద ను ఘనంగా శాలువాలతో పూల బొకేలతో సన్మానించారు. ఈ సమావేశంలో జనగామ జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్ర శర్మ, సీనియర్ సివిల్ జడ్జి విక్రం, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుచరిత, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి



సందీప, సీనియర్ అడ్వకేట్ ప్రసాద్ రావు, జాన్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, శ్రీరామ్ శ్రీనివాస్, స్టీఫెన్, నాగరాజు శర్మ, సాదిక్ అలి, పన్నీరు చంద్రశేఖర్, జమాల్ షరీఫ్, పసునూరి మురళి, నక్క సిద్దులు, లక్ష్మణస్వామి, మహేందర్, మహిళా న్యాయవాదులు ఎం రేణుక, శ్రీదేవి, స్వప్న తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు రోడ్లు భవనాల అతిథి గృహంలో హైకోర్టు జడ్జి సూరేపల్లి నందకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ డిసిపి రాజమహేంద్ర నాయక్ లు కలిసి పుష్ప గుచ్చం అందజేసి స్వాగతం పలికారు.

## మార్క్ ఫెడ్ లో ఎరువుల అమ్మకాలలో నిధుల దుర్వినియోగం...!

### - దుర్వినియోగానికి పాల్పడిన ముగ్గురు నిందితుల అరెస్టు.

### - వివరాలు వెల్లడించిన వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్.



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 31 (అక్షరం న్యూస్):**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మార్క్ ఫెడ్ లో ఎరువుల అమ్మకాలకి సంబంధించిన బకాయిల వసూలు విషయంలో అవతవకాలు గమనించిన యాజమాన్యం చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ హెడ్ ఆఫీస్ మమత కి ప్రిలిమినరీ ఎంక్వైరీ కి గత జూలై నెలలో ఆదేశాలు ఇవ్వగా వారు రాజన్న సిరిసిల్ల,జగిత్యాల జిల్లాలకు సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేసి వేములవాడలో డిసిఎంఎస్ కి సంబంధించి 2022 ఏప్రిల్ నుండి 2024 మార్చి వరకు రూ. 76,77,325/-లు మార్క్ ఫెడ్ కి చెల్లించకుండా స్వంతానికి వాడుకున్నట్లు గుర్తించి హెడ్ ఆఫీస్ కి నివేదిక సమర్పించారు. ఇదంతా రాజన్న సిరిసిల్ల మార్క్ ఫెడ్ లో పనిచేసే మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పి. రమేష్ గౌడ్ తన భార్య పేరుతో ఒక డిసిఎంఎస్ కోసం లైసెన్సు తీసుకొని దానికి ఎరువులు ను మార్క్ ఫెడ్ కి అడ్వాన్స్ నగదు చెల్లించి తీసుకోవాల్సి వుండగా,అకౌంటెంట్ భాస్కర్ సహాయంతో నగదు చెల్లించినట్లు బకాయిలు ఏమీ లేనట్లు స్టేట్మెంట్ తయారు చేపించి డిస్ట్రిక్ట్ మేనేజర్ అయిన దివ్య భారతి కి అన్ని సరిగా వున్నట్లు చూపించి ఎరువుల స్టాక్ ను పొంది బహిరంగ మార్కెట్ లో అమ్ముకొని అట్టి డబ్బులను తిరిగి చెల్లించకుండా 2022 నుండి 2024 మార్చి వరకు మొత్తంగా 76,77,325/- రూపాయలను స్వంత ఖర్చులకు వాడుకొని నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారు. డిస్ట్రిక్ట్ మేనేజర్ దివ్య భారతి నిర్లక్ష్యంగా తన విధులు నిర్వర్తించడంతోనే సంస్థ కి ఇంత నష్టం వాటిల్లింది. ఈ ఎంక్వైరీ జరిగిన తర్వాత హెడ్ ఆఫీస్ వాళ్ళు ఇద్దరు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అయిన రమేష్ గౌడ్ మరియు భాస్కర్ లను ఉద్యోగంలోంచి తొలగించి డిస్ట్రిక్ట్ మేనేజర్ నీ సస్పెండ్ చేసి రమేష్ మరియు భాస్కర్ లపై వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయగా రూరల్ ఎస్.ఐ మారుతి విరిపై క్రిమినల్ కేసు ఫైల్ చేశారు. బకాయిల బాధ్యత మొత్తం డిస్ట్రిక్ట్ మేనేజర్ దే కాబట్టి కేసు నమోదు కంటే ముందే దివ్య భారతి రమేష్ పై రికవరీ కట్టాలని ఒత్తిడి తీసుకురాగా తన వద్ద డబ్బులు లేవని అనగా ప్రతిగా రమేష్ కి కరీంనగర్ లో బ్యాంక్ తాకట్టు లో వున్న ఇంటిని ఆ లోన్ నీ దివ్య భారతి కట్టి మార్టిగేజ్ రిలీజ్ చేసి దివ్య భారతి కుటుంబంలో ఒకరి పేరు మీద రిజిస్టర్ చేసుకుంది. నిధుల దుర్వినియోగానికి సంబంధించి పూర్తి బాధ్యత డిస్ట్రిక్ట్ మేనేజర్ దే కాబట్టి రమేష్ భాస్కర్ లతో పాటు దివ్యభారతి ని కూడా అరెస్టు చేసి రిమాండ్ కి తరలించినట్లు రూరల్ సీఐ శ్రీనివాస్ తెలిపారు.

## నర్సరీ లైసెన్స్‌లు రెన్యువల్ చేసుకోవాలి..

### జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి మధుసూధన్..

**ఖమ్మం/ వైరా ఆగస్టు 31 (అక్షరంన్యూస్)**



తెలంగాణ ప్రభుత్వంవారు కల్తి నారుని అరికట్టి ఆరోగ్యకరమైన నారును రైతులకు అందుబాటులో తెచ్చేవిధంగా ఉద్యాన శాఖ ద్వారా నర్సరీ రిజిస్ట్రేషన్ చేయుటకు నర్సరీ క్రమబద్దీకరణ 2017 గురించి వివరించారు జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి యం.వి.మధుసూధన్ వివరించారు. వైరా రైతు వేదిక నందు నర్సరీ చట్టంపై అవగాహన సదస్సులో జిల్లాలోని నర్సరీ యజమానులకు పలు సూచనలు చేశారు. నర్సరీ చట్టం 2017 ప్రకారం లైసెన్స్ లేకుండా నర్సరీలు నిర్వహించకూడదు...ప్రభుత్వ ఆమోదం పొందిన కంపెనీల నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి. నర్సరీలలో పలు మేలైన యాజమాన్య పద్ధతులు, సూచనలు మరియు నర్సరీ చట్టం ప్రకారం నియమ నిబంధనలు పాటించాలి. రైతుల అంగీకారం తెలిపిన రకాలను, పేరు గాంచిన రకాలను, వ్యవసాయ శాఖ ద్వారా ఆమోదం పొందిన రకాల నారు ను పెంచాలి. రైతుకు సంబంధించిన విత్తనాలు, విత్తిన వాటికి సంబంధించిన వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలి. నర్సరీ రిజిస్టర్లు (5 రిజిస్టర్లు) పూర్తి వివరాలతో మెయింటెన్ చేయాలి. నర్సరీ లైసెన్స్ నంబరు తో ముద్రించిన బిల్లు మాత్రమే కొనుగోలుదారుకు/ రైతులకు ఇవ్వాలి. నర్సరీ లైసెన్స్ లేకుండా నర్సరీ నుండి మిరప, కూరగాయలు మొదలైన నారు అమ్మవద్దు, కొనవద్దు. నర్సరీ నియమ నిబంధనలు పాటించని వారి పై నకిలీ విత్తనాలతో నారు పోసిన వారి పై రూ.50 వేల రూపాయలు మత్రమ జరిమానా లేదా ఒక ఏడాది జైలు శిక్ష లేదా రెండు కూడా విధించి, నర్సరీ లైసెన్సును శాశ్వతంగా రద్దుపరిచి నర్సరీని మూసి వేయబడును తెలిపారు . ఈ సదస్సు లో ఉద్యాన అధికారి ఆకుల వేణు, జి.నగేష్, నర్సరీ యజమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే కాంతారావు



**మద్నూర్ /ఆగస్టు 31(అక్షరం న్యూస్ -కామారెడ్డి )**

జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు మద్నూర్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేయడం జరిగింది. ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. వాతావరణం లో మార్పులు రావడం మూలంగా సీజనల్ వ్యాధులు ప్రభాలించకుండా ఆసుపత్రి కి వచ్చే రోగస్థులకు మెరుగైన వైద్య సేవాలు అందించలని కోరారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు,మౌలిక సదుపాయాలు తదితర వివరాలు వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఆసుపత్రిలోని సమస్యలను ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకురాగా. త్వరలో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు..సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలని..కావాల్సిన మందులు ప్రజలకు అందుబాటులో ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు..ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు..ప్రజా ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. అందులో భాగంగానే బడ్జెట్ లో వైద్య ఆరోగ్యానికి అధిక నిధులు కేటాయించిందని తెలిపారు..త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్కరి హెల్త్ ప్రొఫైల్ రూపొందించి డిజిటల్ హెల్త్ కార్డులు జారీ చేస్తామని అన్నారు..ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే కాంతారావు తో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# స్నేహితుల కుటుంబాలకు సాయం



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) ఆగస్టు 31 అక్షరం న్యూస్:**
కమాన్ పూర్ మండలం గుండారం పరిధి రాజాపూర్ కు చెందిన అవునూరి మధు ఇటీవల మృతి చెందాడు. మధు సోదరుడు అవునూరి సాగర్ తో పదో తరగతి చదువుకున్న తోటి స్నేహితులు రూ.20వేల సాయాన్ని శనివారం అందించారు. అలాగే వీరితోనే చదువుకున్న మరో మిత్రుడు దేవా నాగరాజు తండ్రి లింగాస్వామి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబానికి 25కిలోల బియ్యం, నిత్యావసర సరుకులను అందించారు. కష్టకాలంలో స్నేహితుల కుటుంబాలకు అండగా నిలిచి ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రఫిక్, నాగేశ్, లక్ష్మణ్, శ్రీనివాస్, నరేశ్, కృష్ణ, అనుదీప్, కార్తీక్, మహేందర్, సతీశ్, వంశీ, కోటేశ్ పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి



**జనగామ జిల్లా /రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 31:**
మహిళలు ఆర్థికస్వాలంబనతో సాధికారత సాధిస్తు అందరికి ఆదర్శంగా నిలవాలని ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు అన్నారు. నవభారతి మండల సమాఖ్య 15వ వార్షికోత్సవ సమావేశం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో శనివారం జరిగింది. సమావేశానికి ఎంపీడీవో గార్లపాటి శ్రీనివాసులు హాజరై మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తు ఆర్థికస్వాలంబన సాధించాలని, మహిళల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరా మహిళ శక్తి కార్య క్రమాలను సద్వినియోగం చేసుకోని ఉపాధి అవకాశాలను మరింత మెరుగుపర్చుకుంటూ మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాదిస్తు అందరికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. మహిళ సంఘాల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరుగకుండ ఐకేపీ సిబ్బందితో పాటు వీవోఏలు అంకిత భావంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా నవభారతి మండల సమాఖ్య పని తీరు భేష్ గా ఉందని పలువురు అభినందించారు. కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ మేళల వరలక్ష్మి, ఎంపీవో వెంకటేశ్వర్లు, ఐకేపీ ఏపీఎం కె.సారయ్య, సీసీలు రీనావతి, భాగ్యలక్ష్మి, ఉమాదేవి, సరోజన, ఎల్లస్వామి, సంపత్, జం పయ్య, మండల సమాఖ్య అద్యక్షురాలు ఎం. లక్ష్మి, యశోద, స్వర్ణలత, రేణుక, ఎంఎస్ఏ శివారెడ్డి, సీవో అంబిక తదితరులు పాల్గొన్నారు

## సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానా న్ని పునరుద్ధరించాలి

**నేడు జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్య క్రమాన్ని విజయవంతం చేయాలి**

**టిటియు జిల్లా అధ్యక్షుడు: ఎండి ముజీబుద్దీన్**

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 31/అక్షరం న్యూస్:**



సిపిఎస్ రద్దు చేయాలన్న డిమాండ్ తో టిజెఎసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపుమేరకు ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మునిసిపల్ కార్యాలయం వద్ద నిర్వహించే నిరసన కార్యక్రమానికి పెద్ద ఎ త్తున హాజరై విజయవంతం చేయాలని టి టియుజిల్లా అధ్యక్షుడు ఎండి ముజీబుద్ది న్ పిలుపునిచ్చారు శనివారం ఆయన ప త్రిక ప్రకటన విడుదల చేస్తూ సిపిఎస్ స్కీం ఉద్యోగుల పాలిట టెన్షన్ స్కీం ల మారింద ని అన్నారు దీనిని రద్దుచేసి ఓపిఎస్ పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ప్ర భుత్వానికి డిమాండ్ చేశారుటీజేఏసీ సెప్టెం బర్ 1న పెన్షన్ విద్రోహదినంగాప్రకటించిం దని తెలిపారు సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలనే డిమాం డ్ తో 2004 నుండి ఎన్నో రకాల ఆందోళన లు ఐక్య ఉద్యమాలు దేశవ్యాప్తంగా రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న తరుణంలో కేంద్ర ప్రభు త్వం ఇటీవల ఉద్యోగుల ఆకాంక్షలకు వ్య తిరేకంగా యుపిఎస్ విధానాన్ని తీసుకురా వడం యావత్తు ఉద్యోగ కమ్యూనిటీని వి స్మయానికి గురిచేస్తూ తీవ్ర అసంతృప్తికి కారణమైందని పేర్కొన్నారు నేటి నిరసన కార్యక్రమంలో ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షన ర్లుపెద్దఎత్తునహాజరై కార్యక్రమాన్ని విజయ వంతంచేయాలనిఆయనపిలుపునిచ్చారు

# 94 రైలు రద్దు

## 41 దారి మళ్లింపు -రైల్వే అధికారి ఏ శ్రీధర్



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 31 (అక్షరం న్యూస్)**
సెప్టెంబర్ నాలుగో వారం నుంచి రైళ్ల రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది 94 రైలు రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించడమే అందుకు కారణం వరంగల్ హసన్పర్తి కాజీపేట ఎఫ్ క్యాబిన్ మధ్యలో ప్రస్తుతం ఉన్న రెండు లైన్ల మార్గాన్ని నాలుగు లైన్లుగా అందుబాటులోకి తీసుకువచ్చే పనుల నేపథ్యంలోనే రద్దు నిర్ణయమని దక్షిణ మధ్య రైల్వే సిపిఆర్ఓ ఏ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు అందులో కొన్ని రైళ్లు కనిష్టంగా ఒక వారం రోజులు గరిష్టంగా 15 రోజులపాటు ప్రయాణికులకు అందుబాటులో ఉండవు 41 రైళ్లు దారి మళ్లించి నడుపుతామని మరో 27 రైలు ప్రయాణం వేళలను మార్చారు రద్దయిన వాటిలో గోల్కొండ శాతవాహన ఎక్స్ప్రెస్ సికింద్రాబాద్ గుంటూరు ఇంటర్సిటీ వంటి పలు రైలు ఉన్నాయి మరికొన్ని దక్షిణాది రాష్ట్రాల నుంచి తెలంగాణ మీదుగా రాకపోకలు సాగించేవి రద్దయిన రైల్లో ముఖ్యమైనవి కాజీపేట సిర్పూర్ టౌన్ 17 00 3 సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 7 వరకు సిర్పూర్ టౌన్ కాజీపేట 17 0 మూడు నాలుగు సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 8 వరకు భద్రాచలం రోడ్ బల్లర్ష 17 033 బల్లార్షా కాజీపేట్ 17 004 సెప్టెంబర్ 29 అక్టోబర్ 8 వరకు సికింద్రాబాద్ సిర్పూర్ కాగజ్నగర్ సికింద్రాబాద్ సిర్పూర్ కాగజ్నగర్ సికింద్రాబాద్ 12757/12758) సెప్టెంబర్ 23 నుంచి అక్టోబర్ 7 వరకు గుంటూరు సికింద్రాబాద్ 17201 ) సికింద్రాబాద్ గుంటూరు 17202 ) గోల్కొండ ఎక్స్ప్రెస్ సెప్టెంబర్ 23 నుంచి 8 వరకు గుంటూరు సికింద్రాబాద్ 12705 గుంటూరు సికింద్రాబాద్ గుంటూరు ఇంటర్సిటీ సెప్టెంబర్ 23 అక్టోబర్ రెండు వరకు విజయవాడ సికింద్రాబాద్ విజయవాడ శాతవాహన ఎక్స్ప్రెస్ సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7 వరకు రద్దు అయినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

# పేదలను విస్మరించిన మోడీ పాలన
# నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణలో విఫలం...

**సెప్టెంబర్ 2న జరిగే ఆందోళనను జయప్రదం చేయండి...**

**సి.పి.ఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్**



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 31 (అక్షరంన్యూస్)**
పేదలను విస్మరించి మోడీ పాలన సాగిస్తున్నారని సంపన్న వర్గాలు, కార్పోరేట్ శక్తుల కోసమేపాలన సాగుతుందని సి.పి.ఐ జిల్లాకార్యదర్శి పోటు ప్రసాద్ ఆరోపించారు. పేద, మధ్యతరగతి ప్రజలు బ్రతకలేని దయనీయపరిస్థితి ఏర్పడిందన్నారు. సి.పి.ఐ ఖమ్మం నగర ముఖ్యకార్యకర్తల సమావేశం శనివారం స్థానిక గిరిప్రసాద్భవన్లో మేకల శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పోటు ప్రసాద్ మాట్లాడుతూ దశబ్ద కాలంలో నిత్యావసర వస్తువుల ధరలు మూడు రెట్లు పెరిగాయని అల్పాదాయ వర్గాల రాబడి కనిష్ట స్థాయి చేరిందన్నారు. ఆర్థిక అంతరాలు పెరుగుతూ పేదలు మరింత పేదలవుతుంటే ధనవంతులు కుభేరలవుతున్నారని ఇది దేశ భవిష్యత్ పై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. గత పాలకులు నిత్యావసర వస్తువుల ధరల నియంత్రణ చట్టాన్ని అమలు చేసేవారని మోడీ ప్రభుత్వం ధరల నియంత్రను పూర్తిగా విస్మరించిందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలతోపాటు రసాయనిక ఎరువులు, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పోవడంతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. గతంలో ప్రతి 10 సంవత్సరాల కొకసారి జనగణన చేపట్టావారని మోడీ దానిని పట్టించుకోవడం లేదని ప్రసాద్ ఆరోపించారు. 2021లోనే జనగణన చేయవలసి ఉన్నా చేయక పోవడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ పథకాలు ఆశించిన స్థాయిలో దక్కడం లేదని ఆయన తెలిపారు. జనభా గణన చేపట్టాలని, నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని, అర్హులందరికీ రేషన్కార్డులివ్వాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 2న ఖమ్మం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ఆందోళనను జయప్రదం చేయాలని ప్రసాద్ కోరారు. ధరల నియంత్రణ జరిగేవరకు సి.పి.ఐ జాతీయ పిలుపులో భాగంగా దశలవారీ ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ప్రసాద్ తెలిపారు. ఈ సమావేశంలో సి.పి.ఐ కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, రావిశివ రామకృష్ణ, వివిధ ఏరియాల పార్టీ బాధ్యులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాల ఏర్పాటుకు తగిన జాగ్రత్తలు పాటించాలి...అడిషనల్ డీసీపీ లా-ఆర్డర్





**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 31 (అక్షరంన్యూస్)**
గణేష్ మండపాల ఏర్పాటుకు తగిన జాగ్రత్తలు తప్పకుండా తీసుకునేలా నిర్వాహకులు సూచించాలని అడిషనల్ డీసీపీ లా%డ%ఆర్డర్ ప్రసాద్ రావు అన్నారు. శనివారం మధిరటౌన్ పోలీస్ స్టేషన్ సందర్శించిన అడిషనల్ డీసీపీ ఎస్ హెచ్ వో, సెక్టార్ ఇంచార్జులతో మాట్లాడారు. రానున్న గణేష్ చతుర్థి పండుగ పురస్కారించుకొని గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన, గణేష్ విగ్రహాల అనుమతి కోసం ఆన్లైన్ దరఖాస్తు మొదలైన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. గణేష్ ఉత్సవ కమిటీలు, శాంతి కమిటీ సహకార సమావేశాన్ని ముందుగానే నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా ప్రతి గణేష్ విగ్రహం ప్రతిష్టాపన తప్పనిసరిగా సంబంధిత వివరాలు సెక్టార్ ఇంచార్జ్ లందరూ తప్పనిసరిగా తమ సెక్టార్లను సందర్శించి పోలీస్ స్టేషన్లో నమోదు చేయాలన్నారు. ఆన్లైన్ పోలీసు పోర్టల్ అందుబాటులో వున్న నేపథ్యంలో గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన కోసం అనుమతి కోసం ప్రజలు ఆన్లైన్ ఫారమ్లను పూరించడం ప్రారంభించిన సందర్భంగా ప్రతిరోజూ ఎన్ని ఆన్లైన్, ఆఫ్లైన్ దరఖాస్తులు వచ్చాయో ధృవీకరించాలని సూచించారు. గణేష్ విగ్రహాల ఊరేగింపు, నిమజ్జన ప్రదేశాలు, రోడ్డు మార్గాలను సందర్శించి సంబంధిత అధికారుల సమన్వయంతో అవసరమైన అన్ని మరమ్మతు పనులను ముందుగానే పూర్తి చేసుకోవాలని సూచించారు.అదేవిధంగా రోడ్లకు అడ్డంగా వేలాడుతున్న వైర్లు తొలగించడం, కొమ్మలను కత్తిరించే సమయంలో సంబంధిత అధికారులకు సహకారం అందించాలని అన్నారు. అధికారులందరిని సమన్వయం చేసుకుంటూ ఏలాంటి సమస్యలు తలెత్తకుండా పకడ్బంది ప్రణాళికతో ముందుకు వెళ్లాలని పెర్కొన్నారు.

# మార్క్సిజం ఓ శాస్త్రీయ సిద్ధాంతం...

**కాలంతో పాటు మార్క్సిజం పయనం కమ్యూనిస్టులు దృఢంగా ఉండాలి..**

**సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా రెండో విడత రాజకీయ శిక్షణా తరగతుల్లో**

**పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 31 (అక్షరంన్యూస్)**
ఖమ్మం : మార్క్సిజం ఓ శాస్త్రీయ సిద్ధాంతమని సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. కమ్యూనిస్టులు దృఢంగా ఉండాలని సూచించారు. ఖమ్మం సుందరయ్య భవనంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన పార్టీ రెండో విడత రాజకీయ శిక్షణ తరగతుల్లో నున్నా నాగేశ్వరరావు మాట్లాడారు. మానవ సమాజం ఉన్నంత కాలం మార్క్సిజం ఉంటుందని అన్నారు. మార్క్సిస్టులు ప్రజా సమస్యలను విశ్లేషించడంతో పాటు దాని కారణాలను పరిష్కార మార్గాన్ని చూపాలని పేర్కొన్నారు. కాలంతో పాటు ప్రయాణించేది మార్క్సిస్టులు అని స్పష్టం చేశారు. మార్క్సిజం శాస్త్రి సిద్ధాంతమని, కమ్యూనిస్టులు దృఢంగా ఉండాలన్నారు. కాలానుగుణంగా చోటు చేసుకునే మార్పులను మార్క్సిస్టులు అర్థం చేసుకొని, పాలక ప్రభుత్వాల రాజకీయ వ్యూహాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మార్క్సిజం ఓ దిక్సూచిలా పనిచేయాలన్నారు. మతోన్మాదానికి విరుగుడు మార్క్సిజం మాత్రమేనని పేర్కొన్నారు. తొలి రోజు శిక్షణా తరగతుల్లో భాగంగా సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేశ్ ' గతి తార్కిక భౌతిక వాదం'పై బోధించారు. మధ్యాహ్నం పార్టీ సీనియర్ నాయకులు పి. సోమయ్య ' కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర' ఆవశ్యకతను వివరించారు. శౌర్యయాత్ర కరపత్రం ఆవిష్కరణశిక్షణ తరగతుల ప్రారంభానికి ముందు ప్రజానాట్యమండలి తెలంగాణ రాష్ట్ర కమిటీ రూపొందించిన శౌర్య యాత్ర కరపత్రాన్ని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గం, జిల్లా కమిటీ ఆవిష్కరించింది. సెప్టెంబరు ఒకటి నుంచి 17 వరకు వీరులు నడిచిన దారుల్లో... నిర్వహించే శౌర్య యాత్రను విజయవంతం చేయాల్సిందిగా నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. వీర తెలంగాణ సాయుధ పోరాట బాట... వీధి వీధిలో మెరిసే నెత్తుటి పూదోటగా కళారూపాలతో ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వర్లు, బండి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన ప్రభుత్వం వెంటనే వైద్య శిబిరాలు నిర్వహించాలి...



**విష జ్వరాలతో కునారిల్లుతున్న గ్రామాలు..**

**విషజ్వరాలతో మరణించిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలి..**

**ప్రాథమిక వైద్యశాలకు తగిన స్థాయిలో అన్నిరకాల మందులు సరఫరా చేయాలి..**

**సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వైరా నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా వీరభద్రం.**

**ఖమ్మం/వైరా ఆగస్టు 31 (అక్షరంన్యూస్)**
గ్రామీణ ప్రాంతాల్లో విష జ్వరాలతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని, వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారని, వెంటనే ప్రభుత్వం అన్ని గ్రామాల్లో వైద్య శిబిరాల నిర్వహించి తగిన స్థాయిలో వైద్యం అందించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వైరా నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా వీరభద్రం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రోగాలతో గ్రామాలు కునరిల్లుతున్నాయని, ప్రజలకు తగిన స్థాయిలో వైద్యం అందక తీవ్ర అవస్థలకు గురి అవుతున్నారని, ప్రాథమిక వైద్యశాలలో జబ్బులకు దగ్గ మందులు లేవని, వెంటనే అన్ని ప్రాథమిక వైద్యశాలలో అన్నిరకాల మందులు ప్రభుత్వం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వలన ప్లేట్ లెట్స్ తగ్గిపోయి ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం కోసం అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాథమిక వైద్యశాలలకు తగిన స్థాయిలో డాక్టర్లు సిబ్బంది నియమించి ప్రజలకు వైద్యం అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. విష జ్వరాలతో మరణించిన వారి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవడానికి బాధ్యతగా ముందుకు రావాలని కోరారు.

# 'సూర్యఘర్'కు దరఖాస్తు ఎలా? 78 వేల రాయితీ ఎలా పొందాలి?



ఇళ్ల పైకప్పులపై సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకుని సౌర విద్యుత్తు పొందడానికి సబ్సిడీ ఇచ్చేందుకు కేంద్ర కేబినెట్ పచ్చజెండా ఊపింది. 2023-24 నుంచి 2026-27 వరకు నాలుగేళ్లు నడిచే ఈ పథకానికి రూ.75,021 కోట్లు కేటాయించింది. ఈ మేరకు ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఇంతకీ ఈ పథకం కింద రాయితీ ఎంత? ఎలా దరఖాస్తు చేసుకోవాలి?పీఎం సూర్యఘర్ ఉచిత విద్యుత్ పథకం కింద రాయితీని రెండు భాగాలుగా విభజించి కేంద్రం ఇవ్వనుంది. 2 కిలోవాట్ల సామర్థ్యానికి 60%, అంతకు పైబడిన యూనిట్లకు 40% మొత్తాన్ని రాయితీ కింద అందిస్తారు. మూడు కిలోవాట్ల సౌర విద్యుదుత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయడానికి రూ.1.45 లక్షలు ఖర్చయితే అందులో కేంద్రం గరిష్ఠంగా రూ.78 వేలు అందిస్తుంది. మిగిలిన మొత్తాన్ని పూచీకత్తు అవసరం లేని బ్యాంకు రుణం రూపంలో సమకూరుస్తుంది. రెపోరేట్‌కు అదనంగా 0.5% వడ్డీని దానిపై వసూలు చేయనుంది. ప్రస్తుతం ఇది 7% ఉంది.కరెంట్ అమ్ముకోవచ్చు..ఇంటిపై ఏర్పాటు చేసుకునే సోలార్ వ్యవస్థ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌లో తొలి 300 యూనిట్లు లబ్ధిదారుడు ఉచితంగా వాడుకోవచ్చు. మిగిలిన 600 యూనిట్లను నెట్ మీటరింగ్ ద్వారా విక్రయించుకోవచ్చు. దీనివల్ల నెలకు రూ.1,265 ఆదాయం వస్తుంది. అందులో రూ.610ని బ్యాంకు రుణవాయిదా కింద జమ చేసుకుంటారు. దీనివల్ల ఏడేళ్లలో ఆ రుణం తీరిపోతుందని కేంద్రమంత్రి అనురాగ్ ఠాకుర్ తెలిపారు. 1 కిలోవాట్‌కు రూ.30వేలు, 2 కిలోవాట్ల వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నవారికి రూ.60 వేలు, 3 కిలోవాట్ల ప్లాంట్ ఏర్పాటు చేసుకున్నవారికి రూ.78వేలు గరిష్ఠ రాయితీ అందుతుందని చెప్పారు.నెలకు 0-150 యూనిట్ల విద్యుత్ వినియోగించే వారికి 1-2 కిలోవాట్ల రూఫ్‌టాప్ వ్యవస్థ ఏర్పాటు చేసుకుంటే సరిపోతుందని సూర్యఘర్ వెబ్‌సైట్‌లో పేర్కొన్నారు. 150-300 యూనిట్లు చొప్పున వినియోగించే వారు 2-3 కిలోవాట్ల సామర్థ్యం కలిగిన ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. 300 యూనిట్లకు పైబడి విద్యుత్‌ను వినియోగించే వారు 3 కిలోవాట్, ఆ పైబడి సామర్థ్యం కలిగిన సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. 3 కిలోవాట్లకు మించి సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నా గరిష్ఠంగా రూ.78వేలు మాత్రమే సబ్సిడీగా చెల్లిస్తారు.ఉమ్మడిగానూ..నివాసుల సంక్షేమ సంఘాలు, బృందంగా నివాసాలు ఏర్పాటు చేసుకున్నవారు ఉమ్మడి ప్రాంతంలోని విద్యుద్దీపాలు, వాహనాల ఛార్జింగ్ స్టేషన్ల కోసం 500 కిలోవాట్ల వరకు రూఫ్‌టాప్ సోలార్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవచ్చని కేంద్రమంత్రి ఠాకుర్ చెప్పారు. ఇందుకోసం ఒక్కో కిలోవాట్‌కు రూ.18 వేల వరకు రాయితీ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ప్రతి జిల్లాలో ఒక సౌర నమూనా గ్రామాన్ని తీర్చిదిద్దనున్నట్లు చెప్పారు. ఈ విషయంలో బాగా పనిచేసే పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థలకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. 2025 కల్లా దేశంలోని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలన్నింటిపైనా రూఫ్‌టాప్ సోలార్ విద్యుదుత్పత్తి వ్యవస్థ ఏర్పాటుచేస్తామని, రాయితీ మొత్తాన్ని పూర్తిగా కేంద్రమే ఇస్తుందని తెలిపారు. ఈ పథకం వల్ల 17 లక్షల మందికి ప్రత్యక్షంగా ఉపాధి లభిస్తుందన్నారు.దరఖాస్తు ప్రక్రియ ఇలా.. పోర్టల్‌లో పేరును రిజిస్టర్ చేసుకోవాలి. ఇందుకోసం మీ రాష్ట్రం, విద్యుత్ సరఫరా చేసే కంపెనీని ఎంచుకోవాలి. మీ విద్యుత్ కనెక్షన్ కన్స్యూమర్ నంబరు, మొబైల్ నంబరు, ఈ-మెయిల్ ఐడీని ఎంటర్ చేయాలి. కన్స్యూమర్ నంబర్, మొబైల్ నంబర్‌తో లాగిన్ అవ్వాలి. అక్కడ 'రూఫ్‌టాప్ సోలార్' కోసం అప్లయ్ చేసుకోవాలి.దరఖాస్తు పూర్తి చేసి డిస్కమ్ నుంచి అనుమతులు వచ్చేవరకు వేచి చూడాలి. అనుమతి వచ్చిన తర్వాత మీ డిస్కమ్‌లోని నమోదిత విక్రేతల నుంచి సోలార్ ప్లాంట్‌ను ఇన్‌స్టాల్ చేసుకోవాలి. ఇన్‌స్టలేషన్ పూర్తయిన తర్వాత, ఆ ప్లాంట్ వివరాలను పోర్టల్‌లో సమర్పించి నెట్ మీటర్ కోసం దరఖాస్తు చేసుకోవాలి.నెట్ మీటర్‌ను ఇన్‌స్టాల్ చేశాక, డిస్కమ్ అధికారులు తనిఖీలు చేస్తారు. అనంతరం పోర్టల్ నుంచి కమిషనింగ్ సర్టిఫికేట్ ఇస్తారు.ఈ రిపోర్ట్ పొందిన తర్వాత మీ బ్యాంకు ఖాతా వివరాలతో పాటు క్యాన్సిల్డ్ చెక్‌ను పోర్టల్‌లో సబ్మిట్ చేయాలి. 30 రోజుల్లోగా మీ ఖాతాలో సబ్సిడీ జమ అవుతుంది.

# ఆల్‌టైమ్ గరిష్ఠాలకు సూచీలు.. సెన్సెక్స్ 1200 పాయింట్లు జంప్



ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ లాభాలు నమోదు చేశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి పాజిటివ్ సంకేతాలు, దేశీయంగా ఆర్థిక వ్యవస్థలో సానుకూల వాతావరణం సూచీల పరుగుకు కారణమయ్యాయి.దీంతో సెన్సెక్స్, నిఫ్టీ రెండు సూచీలు సరికొత్త జీవనకాల గరిష్ఠాలను నమోదు చేశాయి. సెన్సెక్స్ 1200 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ 22,300 పాయింట్ల ఎగువన ముగిసింది.సెన్సెక్స్ ఉదయం 72,606.31 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆద్యంతం లాభాల్లోనే కొనసాగింది. ఓ దశలో 73,819.21 వద్ద జీవనకాల గరిష్ఠాలను తాకి కొత్త రికార్డును నమోదు చేసిన సూచీ.. చివరికి 1245 పాయింట్ల లాభంతో 73,745.35 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 355.95 పాయింట్లు లాభంతో 22,338.75 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 82.90గా ఉంది. సెన్సెక్స్‌లో టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎల్అండ్‌టీ, టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంక్ షేర్లు రాణించాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీ, ఇన్ఫోసిస్, సన్‌ఫార్మా, టెక్ మహీంద్రా షేర్లు మాత్రమే నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 83.03 వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు ధర 2055.60 వద్ద ట్రేడవుతోంది.ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అక్టోబరు-డిసెంబరు త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థ అంచనాలకు మించి రాణించింది. వ్యవసాయ రంగం నెమ్మదించినా, తయారీ రంగంలో రెండంకెల వృద్ధి నమోదవడం, గనుల తవ్వకం, నిర్మాణరంగాలు మెరుగైన పనితీరును ప్రదర్శించడంతో మూడో త్రైమాసికంలో స్థూల దేశీయోత్పత్తి(జీడీపీ) 8.4% వృద్ధి చెందింది. మరోవైపు 2023-24 మొత్తం మీద వృద్ధి రేటు 7.3 శాతంగా నమోదు కావొచ్చని ఎన్ఎస్ఓ అంచనా వేసింది. ఈ గణాంకాలు సూచీల్లో ఉత్సాహం నింపాయి.మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలూ దేశీయ సూచీలకు అండగా నిలుస్తున్నాయి. త్వరలో అమెరికాలో వడ్డీరేట్ల కోతపై ఫెడరల్ రిజర్వ్ స్పష్టతనిచ్చే అవకాశం ఉందనే ఊహాగానాలు జోరుగా వినిపిస్తున్నాయి. అలాగే ద్రవ్యోల్బణం సైతం దిగొచ్చే సూచనలు ఉన్నాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈనేపథ్యంలో గురువారం అక్కడి మార్కెట్లు రాణించాయి. ఆసియా- పసిఫిక్ సూచీలు మిశ్రమంగా ట్రేడవగా.. యూరోపియన్ మార్కెట్లు పాజిటివ్‌గా ట్రేడింగ్‌ను ఆరంభించాయి.రేపు ప్రత్యేక సెషన్: ప్రముఖ స్టాక్ ఎక్స్ఛేంజీలైన బీఎస్ఈ, ఎన్ఎస్ఈ శనివారం ప్రత్యేక ట్రేడింగ్ సెషన్‌ను నిర్వహించనున్నాయి. ఈక్విటీ, ఈక్విటీ డెరివేటివ్స్ సెగ్మెంట్‌లో ట్రేడింగ్ జరగనుంది. ప్రైమరీ సైట్‌లో ఏదైనా అవరోధం లేదా వైఫల్యం ఎదురైనప్పుడు సన్నద్ధతను తెలుసుకోవడానికి గానూ ఈ సెషన్ నిర్వహించనున్నట్లు రెండు స్టాక్ ఎక్స్ఛేంజీలు వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నాయి.

# ఏటీఎమ్ సాగుతో... ఏడాదంతా సిరులే!



కూలీలకు ఏ రోజు కూలి డబ్బులు ఆ రోజు అందుతుంటాయి. ఉద్యోగులకు నెలకోసారి జీతం వస్తుంది. కానీ, రైతులు మాత్రం ఏడాదిలో ఒకట్రెండు సార్లు పంటను అమ్ముకున్నప్పుడే డబ్బులు కళ్లజూస్తారు.అయితే కొందరు అన్నదాతలు ఎనీ టైమ్ మనీ(ఏటీఎమ్) పొందేలా కొత్త రకం వ్యవసాయానికి శ్రీకారం చుట్టి- ఏడాది పొడవునా ఆదాయం పొందుతున్నారు. మరి రైతును రాజుగా మారుస్తున్న ఆ ఏటీఎమ్ సాగు విధానం ఏంటో చూద్దామా!చాలామంది రైతులు తోటివారు ఏం పండిస్తే అదే తామూ సాగు చేయాలను కుంటారు. లేదంటే తమకి తెలిసిన పంటల్నే వేస్తుంటారు. అయితే మార్కెట్‌లో ఏ పంట డిమాండ్ ఆ పంటదే. ఒక్క పంటే వేస్తే- ఒక్కో సీజన్‌లో దానికి రేటు పడిపోవచ్చు. అదే ఎక్కువ రకాలు సాగు చేస్తే ఒకటి కాకపోయినా ఇంకో దానిలో మంచి లాభాలే వస్తాయి కదా! అందుకే పండ్ల తోటల్లోనూ, కొబ్బరి తోటల్లోనూ ఒకట్రెండు అంతర పంటలు వేయడం చూస్తుంటాం. అర ఎకరంలో పదికి మించి పంటలు పండించడం ఎక్కడైనా చూశారా? ఏటీఎమ్ పద్ధతిలో సాగు చేసే రైతన్నల పొలాలకు వెళితే ఆ పంటల వైవిధ్యం కనిపిస్తుంది.ఈ విధానంలో పూలు-పండ్ల జాతులు, తీగజాతులు, దుంప జాతులు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కలప జాతుల్నీ కలిపి ఒకేసారి సాగు చేస్తుంటారు. ఎందుకంటే కొన్ని పంటలు నెలరోజుల్లోనే కాపుకొస్తే, మరికొన్ని రెండు నెలలకు, మరికొన్ని మూడు నెలలకు వస్తాయి. అలా దశలవారీగా చేతికొచ్చే పంటల్ని ఎంపిక చేసుకుని వరస క్రమంలో సాగు చేయడం ఒక పద్ధతి. వరస క్రమం లేకుండా ఖాళీ ఉన్న చోట ఏదో ఒక మొక్కని వేసి నేలని కప్పేయడం మరో విధానం. ఎలా చేసినా నీడ వల్ల తేమ ఎక్కువగా ఉంటుంది. రాలిన ఆకులు కుళ్లిపోయి భూసారాన్ని పెంచుతాయి. ఏటీఎమ్ విధానంలో సాగు చేసేవారు ముందుగా పొలం చుట్టూ ఎత్తుగా పెరిగే మొక్కజొన్న, కంది, చెరకు, జొన్న, కొర్రల వంటివి బోర్డరు పంటగా వేస్తారు. లోపల పండ్ల జాతుల్నీ లేదంటే చందనం, శ్రీగంధం, మహోగని వంటి కలప ఆధారిత మొక్కల్నీ ప్రధాన పంటగా వేస్తూ మిగతావి సాగు చేస్తారు. ఎలా చేసినా నిత్యం దిగుబడి వచ్చేలా పంటల్ని ఎంపిక చేసుకోవడం ముఖ్యం.తక్కువ నీళ్లు చాలు...బోర్డరు పంటల్ని నాటుకున్న తరవాత ఎత్తుగా పెరిగేవీ- మధ్యస్థంగా ఎదిగేవీ- వంగ, బెండ, గోరు చిక్కుడులా గుబురుగా పెరిగేవీ-సన్నగా పాకే చిక్కుడు తీగ జాతినీ- అవి పాకడానికి వీలుగా మునగ, కరివేపాకు వంటివాటినీ ఎంపిక చేసుకుంటున్నారు రైతులు. ఆ పక్కనే బంతి, చామంతి, కనకాంబరం, మల్లె... ఇలా సీజన్ల వారీగా నిత్యం కోతకొచ్చే పువ్వుల్నీ సాగు చేస్తున్నారు. వీటి మధ్యలోనే భూమిలో పండే ఉల్లి, అల్లం, పసుపు, వేరుసెనగలు కూడా సరైన ఎంపిక. మధ్య మధ్యలో పసుపు వేయడం వల్ల అందులోని యాంటీసెప్టిక్ గుణాలు ఎన్ని రకాల పంటలు వేసినా వాటి వేళ్లకు తెగుళ్లు ఆశించకుండా కాపాడతాయి. రకరకాల పంటలు ఉండటం వల్ల పరాగ సంపర్కం బాగా జరిగి దిగుబడి కూడా పెరుగుతుంది. నీళ్లు చాలా తక్కువగా ఉండే ప్రాంతాల్లోనైతే 'వానకు ముందు విత్తే'(ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్) పద్ధతిని ఎంచుకుంటారు. వేసవిలోనే బంకమట్టి, ఇతర ఎరువులు, బూడిద పూత వేసిన విత్తనాలను నాటి పైన కాయగూరలూ, ఇతర వ్యర్థాలూ, సెనగ పొట్టుతో నేలని కప్పెట్టి ఉంచుతారు. కుళ్లకుండా భూమి పొరలోనే తాజాగా ఉన్న విత్తనాలు వర్షంపడగానే మొలకెత్తుతాయి. వ్యర్థాల వల్ల ఆ భూమి తేమగా ఉంటుంది. ఈ విధానంలో నువ్వులు, ఆముదాలు, చిరుధాన్యాలు, గోరుచిక్కుడు, మొక్కజొన్న, వేరుసెనగ, గుమ్మడి, అల్లం, పసుపు వంటి వాటిని పండిస్తారు.

# అవిసె గింజలు... ఒక్క చెంచా చాలు!




'పాలల్లో లేదా పెరుగులో చెంచా అవిసెగింజలపొడి వేసుకుని తీసుకుంటే ఒంటికి ఎంత మంచిదో తెలుసా...' 'వేడివేడి అన్నంలో కాస్త అవిసెగింజల కారప్పొడీ నెయ్యీ వేసుకుని తిని చూడండి...', 'వారానికోసారి అవిసెగింజల జెల్‌ను తలకు రాస్తే జుట్టురాలడం బాగా తగ్గుతుంది...' అంటూ ఆరోగ్యానికీ అందానికీ ప్రాధాన్యమిచ్చేవారే కాకుండా వంటకాల్లో వెరైటీలు కోరుకునేవారూ అవిసెగింజల్ని తెగ వాడేస్తున్నారిప్పుడు.దానికి తగినట్లుగా వాటితో చేసిన ఉత్పత్తులూ రకరకాలుగా వచ్చేయడంతో ఒకప్పటితో పోలిస్తే.. ఇప్పుడు వీటి వాడకం బాగా పెరిగిందనే చెప్పొచ్చు. ఇంతకీ వీటి ప్రత్యేకత ఏంటో చూసేద్దామా మరి.నెలవారీ నిత్యావసర సరకుల జాబితాలో పోపు దినుసులతోపాటు నువ్వులూ పల్లీలూ పుట్నాలూ పెసలూ... అంటూ రకరకాలను చేర్చేస్తుంటాం. ఈ మధ్య ఆ జాబితాలో అవిసెగింజల పేరూ రాసేస్తున్నారు చాలామంది గృహిణులు. నిజానికి ఇవి ఎప్పటినుంచో అందుబాటులో ఉన్నా వీటి వాడకంపైన బోలెడు సందేహాలూ అపోహలూ ఉండడంతో ఈ గింజల్ని పక్కన పెట్టేసినవారే ఎక్కువ. అయితే... కొంతకాలంగా పోషకాహార నిపుణులు అవిసెగింజల వల్ల కలిగే ప్రయోజనాలను తరచూ తెలియజేయడం, తయారీదారులూ వీటితో రకరకాల పదార్థాలను తీసుకురావడంతో... ఈ మధ్య అవిసెల వాడకం బాగా పెరిగిందనే చెప్పొచ్చు. విదేశాల్లో పుట్టిన ఈ గింజలకు ఇక్కడా ఇంతటి గుర్తింపు లభించడం వెనుక వీటివల్ల ఒనగూడే ఆరోగ్య ప్రయోజనాలే ప్రధాన కారణం మరి.అసలేంటీ మొక్క...గోధుమవర్ణంలో ఉండి, నువ్వుల్లా కనిపించే అవిసెగింజల్ని ఆంగ్లంలో ఫ్లాక్స్‌సీడ్స్ అని పిలుస్తారు. ఈ గింజల శాస్త్రీయ నామం లినమ్ ఉసిటాటిసిమమ్ (ఉసిటాటిసిమమ్ అంటే లాటిన్‌లో 'చాలా ఉపయోగకరం' అని అర్థం). ఈజిప్టులో ఈ మొక్కను దాదాపు ముప్ఫైవేల సంవత్సరాల క్రితం నుంచీ పెంచుతుంటే... మనదేశంలో అయిదువేల సంవత్సరాల క్రితం అందుబాటులోకి వచ్చిందట. ప్రారంభంలో ఈ మొక్కల నుంచి నారను సేకరించి దుస్తుల తయారీకోసం ఉపయోగించేవారట. మనం ఇప్పుడు వాడుతున్న లినెన్ వస్త్రం ఈ అవిసెగింజల నారనుంచే వచ్చింది. మొదట్లో ఆ నారతో దుప్పట్లూ, లోదుస్తులూ, కర్టెన్లూ తదితరాలనే తయారుచేసినా... ఫ్యాషన్ ప్రపంచంలో ఇప్పుడు లినెన్‌కి ఎంతో డిమాండు ఉంది. రోజులు మారేకొద్దీ వాటి నుంచి అందే పోషకాలూ, కలిగే ఆరోగ్య ప్రయో జనాలపైన అవగాహన పెరగ ˊడంతో ఈ గింజల్నీ, నూనెనూ వంటకాల్లో వాడే వారి సంఖ్యా పెరిగింది. దాదాపు మూడున్నర అడుగుల ఎత్తులో ఉండే ఈ మొక్కలకు వచ్చే పూలు సాధారణంగా నీలంరంగులోనే ఉన్నా... కొన్నిచోట్ల తెలుపు, పసుపు, ఎరుపు వర్ణాల్లోనూ పూస్తాయి. మొక్కలకు గుత్తులు గుత్తులుగా పూసే చిన్నచిన్న మొగ్గల్లోనే అవిసెగింజలు ఉంటాయి. ఆ మొగ్గల్ని ఎండబెట్టి గింజల్ని వేరుచేస్తారు.ఎన్నెన్నో పోషకాలు.. .సాధారణంగా అవిసెగింజలు గోధుమ, పసుపు రంగుల్లో ఉంటాయి. వీటిల్లో ఒమేగా త్రీ ఫ్యాటీ ఆమ్లాలతోపాటు పీచు, విటమిన్లు, మినరల్స్, యాంటీఆక్సిడెంట్స్, మాంసకృత్తులు, కాపర్.. వంటి ఎన్నో పోషకాలు లభిస్తాయి.అవిసెగింజల్లో ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్స్ ఎక్కువశాతం ఉంటాయి. ప్రతిరోజూ టేబుల్‌స్పూను అవిసెగింజల పొడిని తీసుకోవడం వల్ల సుమారు 1.8 గ్రాముల ఒమేగా త్రీ ఫ్యాటీ యాసిడ్స్ శరీరానికి అందుతాయి. ఈ గింజల్ని కానీ, నూనెను కానీ తీసుకోవడం వల్ల గుండె కొట్టుకునే వేగం క్రమబద్ధం కావడంతోపాటూ హృద్రోగాలూ అదుపులో ఉంటాయని పరిశోధకులు తేల్చారు. అందుకే మొదట్లో వీటిని కేవలం గుండె ఆరోగ్యంకోసమే వాడేవారట. క్రమంగా పరిశోధనలు జరిగేకొద్దీ... మరెన్నో ప్రయోజనాలు కలుగుతాయని తేలడంతోపాటూ ఇతర అనారోగ్యాలూ నయమవుతాయని నిరూపితమైందని చెబుతారు పోషకాహార నిపుణురాలు డాక్టర్ లతాశశి. అవిసెగింజల్లో పీచు- సాల్యుబుల్(కరిగే), ఇన్‌సాల్యుబుల్(కరగని) రకాల్లో ఉండటం విశేషం. ఈ పీచు పదార్థం జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరిచి, జీర్ణసంబంధ సమస్యలు తలెత్తకుండా చేస్తుంది. అవిసెగింజల్లోని సాల్యుబుల్ ఫైబర్ చెడుకొలెస్ట్రాల్‌ను తగ్గించి తద్వారా గుండె జబ్బులతోపాటూ స్థూలకాయం, మధుమేహం, అధిక రక్తపోటు, మెటబాలిక్ సిండ్రోమ్ వంటి సమస్యలు అదుపులో ఉండేలా చేస్తుంది. బరువూ తగ్గుతారు. దీన్ని చాలా తక్కువ మోతాదులో తీసుకున్నా కూడా పొట్ట నిండిన భావన కలగడమే అందుకు కారణం.ఇతర ఆహార పదార్థాలతో పోలిస్తే అవిసెగింజల్లో లిగ్నాన్లు 75 నుంచి 800 రెట్లు ఎక్కువగా ఉంటాయట. ఈ లిగ్నాన్లు ఆస్టియోపోరోసిస్‌ను నివారించి మెనోపాజ్ లక్షణాలనూ తగ్గిస్తాయని అంటారు. అదేవిధంగా రొమ్ము, ప్రొస్టేట్, కొలొన్, ఊపిరితిత్తులు.. తదితర క్యాన్సర్ కారకాలను నియంత్రించడంలో అవిసెగింజలు కీలకంగా పనిచేస్తాయి. అందుకే మెనోపాజ్ దశకు చేరుతున్న మహిళలు అవిసెగింజల్ని తరచూ తీసుకోవాలని సూచిస్తారు వైద్యులు.అవిసెగింజల్లోని పాలిఫెనాల్స్ కణాలకు రక్షణకవచాల్లా పనిచేసి...ఎన్నోరకాల అనారోగ్యాలను దరిచేరకుండా కాపాడతాయి. అలాగే వీటిల్లోని థయామిన్ మనం తీసుకునే ఇతర పోషకాలను శక్తిగా మార్చేందుకు తోడ్పడితే మెగ్నీషియం నాడీవ్యవస్థకూ, కండరాల వృద్ధికీ, రోగనిరోధకశక్తికీ ఉపయోగపడుతుంది. వీటిలో అధికంగా ఉండే ఇనుముతో ఎర్రరక్తకణాలూ వృద్ధి చెందుతాయి.

# భక్తిశ్రద్ధలతో వినాయక నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి

**- డి.ఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి**

**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/ఆగస్టు 31 (అక్షరం న్యూస్) :** భక్తి వృద్ధులకు విలేకరులకు ఉత్సవాలు జరుపుకోవాలని జిల్లా డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు.గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం రోజు గణేష్ నవరాత్రుల ఉత్సవాల భాగంగా రెడ్డి సంక్షేమ సంఘం లో విశ్వహిందూ పరిషత్ మరియు గణేష్ మండపాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించి డిఎస్పి మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా మండపాల వద్ద డీజే లకు అనమతి లేదని,పోలీసువారికి సహకరిస్తూ శాంతియుత వాతావరణంలో వినాయక నవరాత్రి వేడుకలు జరుపుకోవాలని పోలీస్ శాఖ నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయన్నారు. మండపాల పూర్తి బాధ్యత మండపాల నిర్వాహకులదని ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేయాలని మండపాల వద్ద అసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే వారితో పాటుగా మండపాల నిర్వాహకులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని నిమజ్జన సమయంలో డీజే లకు అనుమతి లేదు అని డి.ఎస్.పి స్పష్టం చేశారు అనుమతి లేకుండా డీజే మండపాల్లో కానీ నిమజ్జనం రోజున ఉపయోగిస్తే డీజే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు.నిర్దేశించిన సమయానికి నిమజ్జనం పూర్తిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో



ఎల్లారెడ్డిపేట సిఐ శ్రీనివాస్ గౌడ్,ఎస్ఐ బి రామ్మోహన్ తో పటు వినాయక మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 31/ అక్షరం న్యూస్ :** 2 వ రోజు స్థానిక భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు సుప్రీం కోర్టు ఇచ్చినటువంటి ఎస్సీ వర్గీకరణ తీర్పును రద్దు చేయాలని రిలే నిరాహారదీక్షలు చేపట్టడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి అల్లాడి పౌల్ రాజ్ మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణ తీర్పు భారత రాజ్యాంగ విరుద్ధం రాజ్యాంగం లోని ఆర్టికల్ 341 ప్రకారం సుప్రీం కోర్టు కు తీర్పు ఇచ్చే అధికారం లేదు పార్లమెంట్ లో రాష్ట్రాల అభిప్రాయం మేరకు మెజారిటీ కై రాష్ట్రపతి ఆమోదం పొందాలి అలా కాకుండా రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మోడీ కనుసన్నలలో సుప్రీం కోర్టు తీర్పు వెలువడింది కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకు తెలుగు రాష్ట్రాలలో ఉన్న దళిత ఒక వర్గాన్ని పావుగా వాడుకొని రాజకీయ లబ్ధి పొందేందుకు ఈ వర్గీకరణ కుట్ర అని నా దళిత సోదరులు గమనించాలి . ఎట్టి పరిస్థితుల్లోనూ వర్గీకరణ ను జరగబోనివ్వమని ఐక్యంగా దళితులందరిని ఏకం చేసి రాజ్యాధి కారం వైపు అడుగులు వేయాలి రాజ్యాధికారం వైపు అడుగులు వేస్తున్న దళితులను వర్గీకరణ అంశం తెరవైపు తీసుకు వచ్చి దళితుల మధ్య చిచ్చు పెట్టే తీర్పు అని రాబోవు రోజుల్లో మోడీ పాలనను అంతం చేయడం ఖాయమని సెప్టెంబర్ 4 వ తారీఖున రాష్ట్ర వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి



పిలుపు కై జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు దీక్షలు చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అల్లాడి పౌల్ రాజ్ ,ముంపు మండలాల ఇంచార్జ్, దేగల వంశీ, శివ, పుట్టి రవి, దేగల సతీష్,నక్క వెంకటేశ్వర్లు, సరేళ్ళ వెంకటేష్, శ్రీను , సందీప్, పల్లంటి వెంకట్ ,బట్టా రాఘవులు, రామకృష్ణ, కార్తీక్, సురేష్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరద కార్మికుల 5 నెలల బకాయి వేతనాలు చెల్లించాలి

**- సీఐటీయూ డిమాండ్**

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 31/ అక్షరం న్యూస్ :** మిషన్ భగీరథ మంచినీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న భద్రాచలం కార్మికులకు రావాల్సిన 5 నెలల వేతన బకాయిలు, దుమ్ముగూడెం మండలం కార్మికులకు రావాల్సిన నాలుగు నెలల వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి, సిఐటియు భద్రాచలం పట్టణ కన్వీనర్ ఎంబి నర్సారెడ్డి డిమాండ్ చేశారు .నెలల తరబడి వేతనాలు రాకుండా కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిఐటియు పేర్కొన్నది .అధికారులకు కాంట్రాక్టర్ కు అనేకసార్లు కార్మికులు వారి గోడు వెళ్ళబోసుకున్నప్పటికీ స్పందన కరువైందని పేర్కొన్నారు. 18 నెలలుగా తమకు రావలసిన బిల్లులు ప్రభుత్వ నుంచి రాలేదని అందువల్లనే తాము జీతాలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని మన వైపు కాంట్రాక్టర్ చెబుతున్నారు. ఎండ ,వాన చలి అనే తేడా లేకుండా మంచినీళ్ల సరఫరా చేస్తూ పైప్ లైన్ లో ఎక్కడ ఏ ఆటంకం ఏర్పడిన రిపేర్లు చేస్తూ ప్రజలకు త్రాగునీరు అందిస్తున్న మిషన్ భగీరథ కార్మికుల పట్ల ప్రభుత్వం బాధ్యత లేకుండా వ్యవహరిస్తుందని సిఐటియు పేర్కొన్నది. ఒకవైపు విష జ్వరాలతోటి కార్మికులు, కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని వైద్యానికి, పిల్లల చదువుకు, కుటుంబ పోషణకు అప్పులు చేయలేని దుస్థితి ఏర్పడిందని నెలలు తరబడి వేతనాలు రాకపోతే పైసా కూడా అప్పు పుట్టనటువంటి పరిస్థితుల్లో కార్మికులు తీవ్రమైన మానసిక ఆందోళనకు గురవుతున్నారు. పలువురు కార్మికుల కుటుంబాలు హాస్పటల్లో వైద్యం చేయించుకోవడానికి డబ్బులు లేక అవస్థలు పడుతున్న పరిస్థితి ఉందని సిఐటియు



పేర్కొన్నది. ప్రజా పాలనని గొప్పగా చెబుతున్న ప్రభుత్వం చిన్నచిన్న కార్మికులకు ఇచ్చే కొద్దిపాటి వేతనాలు కూడా నెలలు తరబడి చెల్లించకుండా పెండింగ్లో ఉంచటం ఏ విధంగా ప్రజాపాలన అవుతుందోప్రభుత్వం సమాధానం చెప్పాలని సిఐటియు ప్రశ్నించింది. ప్రభుత్వం వేతనాలు చెల్లించని కారణంగానే మంచినీటి సరఫరాను పూర్తిగా నిలిపివేయాలని, విధులు బహిష్కరించాలని మిషన్ భగీరథ కార్మికులు నిర్ణయం తీసుకున్నారని ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం ,మిషన్ భగీరథ అధికారులు బాధ్యత వహించాలని సిఐటియు డిమాండ్ చేసింది .ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని బకాయి వేతనాలు చెల్లించాలని సిఐటియు కోరింది. ప్రతి నెల మొదటి వారంలో వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని సిఐటియు డిమాండ్ చేసింది. మిషన్ భగీరథ కార్మికులు నిర్వహించే విధుల బహిష్కరణ సమ్మె పోరాటానికి సిఐటియు నాయకత్వం వహిస్తుందని నాయకులు తెలిపారు. సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో పట్టణ నాయకులు ఎం నాగరాజు, గడ్డం స్వామి ,బండారు శరత్ బాబు, అప్పారి రాము. తదితరులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తా...

**- మిట్టపల్లి కిరణ్ కుమార్**

**ఖమ్మం/ వైరా ఆగస్టు 31( అక్షరంన్యూస్):** వైరా మండల ఆర్యవైశ్య మండల అధ్యక్ష ఎన్నికల్లో అభ్యర్థిగా గెలిపించాలని ఆర్యవైశ్య యువతకు పెద్దలకు మహిళలకు మిట్టపల్లి కిరణ్ కుమార్ అభ్యర్థించారు వైరాలో కొప్పురావు స్టీల్ నందు విలేకరుల సమావేశంలో నూకల ప్రసాద్ రావు కొప్పురావూరి శబరినాథ్ యాంత్రపుడి శివశంకర్ మిట్టపల్లి నాగేశ్వరావు తో కలిసి కిరణ్ కుమార్ మాట్లాడుతూ . ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం యువత యువకుల ఉపాధి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ పథకాలను అమలపరిచి విధంగా కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కార్పొరేషన్ నూతనంగా ఏర్పాటు చేశారని కార్పొరేషన్ కార్పొరేషన్ చైర్మన్ ద్వారా నిధులు తీసుకొచ్చి వైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. గతంలో కూడా మండలంలో పట్టణంలో యువతతో కలిసి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామని ఎందరో అభాగ్యులను నిరుపేద లను ఆదుకున్నామని ఎన్నికల్లో గెలిపిస్తే మీ ద్వారా సేవ చేసే భాగ్యం నాకు కలుగుతుందని రాష్ట్రం జిల్లా సంఘం నాయకులతో కలిసి సూచనలు సలహాలతో ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తానని వారి సూచనలు సలహాలు మేరకు నడుచుకుంటానని కిరణ్ కుమార్ పేర్కొన్నారు. మండలంలోని పేద మధ్యతరగతి ఆర్యవైశ్య కుటుంబాలను నా శక్తి వంచన లేకుండా అందరి సహాయ సహకారాలతో అభివృద్ధికికృషి చేస్తానని తెలిపారు. కావున ఆర్యవైశ్య



సంఘ నాయకులు ఓటర్ మహాసేయులకు అందరికీ బ్యాలెట్ నమూనాలు ఒకటో నెంబర్ పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని తెలిపారు.

ఈ విలేకరుల సమావేశంలో వనమా విశ్వేశ్వరరావు నూకల శ్రీనివాసరావు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి కొప్పురావూరి వెంకటేశ్వరరావు సుగ్గల శ్రీనివాసరావు వజనేపల్లి చక్రవర్తి కొల్లా రాంబాబు కటకం శివకృష్ణ చల్ల రమణ సముద్రాల మురళి గజ్జల భాస్కర్ తెల్లాకుల సందీప్ దారా కృష్ణ ఉదయ్ తేజ్ బోనాల సాయి నిఖిల్ వజనేపల్లి రవి రఘువీర్ దారా కృష్ణ వేముల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ఆర్యవైశ్యుల కుటుంబాలకు చేయూతనిస్తా ...

**- మిట్టపల్లి రాఘవరావు**

**ఖమ్మం/ వైరా ఆగస్టు 31 (అక్షరంన్యూస్):** వైరా మండల ఆర్యవైశ్య అధ్యక్ష ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సంఘ నాయకులకు యువతకు ఆర్య వైశ్య మండల అధ్యక్షపదవికి పోటీ చేస్తున్న మిట్టపల్లి రాఘవరావు విజ్ఞప్తి చేశారు. వైరాలో సాయిబాబా మందిరంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాఘవరావు మాట్లాడుతూ నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలను ఆదుకుంటాన్ని నిరుపేద ఆర్యవైశ్యులు చదివించడానికి స్తోమత లేని కుటుంబాల వారికి స్కూల్ ఫీజుల్లో కూడా రాయితీని కల్పిస్తానని ఇండ్లు లేని నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు వైశ్య కార్పోరేషన్ నుంచి ఇండ్లు మంజూరు చేసి నిధులు ద్వారా కుటుంబాలను ఆదుకుంటానని తెలిపారు గత 20 సంవత్సరాలుగా ఆర్యవైశ్య సంఘానికి ఎన్నికలే లేవని అందరి దృష్టికి తీసుకెళ్లి ఎన్నికలు జరిగేలా కృషి చేశానని యువతకు ఎప్పటికైనా అవకాశాలు ఉన్నాయని కావున నాకు అవకాశం కల్పించి అధ్యక్ష ఎన్నికల్లో గెలిపించాలని పిలుపునిచ్చారు. బ్యాలెట్ నమూనాలో రెండో నెంబర్ పై అమూల్యమైన ఓటు వేసి



గెలిపించాలని ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు. ఈ విలేకరుల సమావేశంలో గ్రంధి ప్రవీణ్ తాడికొండ రాము బండారు కృష్ణారావు కొణతం రాజారావు మైలవరపు శీను వెంపటి రంగారావు మురిసెట్టి జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండండి మంత్రి తుమ్మల ఆదేశం..



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 31 (అక్షరంన్యూస్):** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం నుంచి ఎడతెరిపిలేని వర్షం కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలవాసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్లు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎప్పటికప్పుడు జిల్లాలోని పరిస్థితులపై సమీక్షిస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువులు కుంటలు పొంగిపొర్లుతున్న క్రమంలో ఆయా ప్రాంతాల్లో ప్రజలు సంచరించకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా అధికారులు సూచనలు చేయాలన్నారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులు హెడ్ క్వార్టర్ వదలకుండా ఆయా ప్రాంతాల్లో సిబ్బందికి సూచనలు చేస్తూ ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టరేట్లో, మున్సిపల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అందుబాటులోంచిన హెల్ప్ లైన్ సెంటర్లను సంప్రదించాలని సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లోనీ ప్రజలు భారీ వర్షాల వల్ల గతేడాది ఇబ్బందులు పడ్డారని, అలాంటి ప్రాంతాల్లోని ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికార యంత్రాంగం ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు.

## కుర్షిద్ అహ్మద్ కి రాష్ట్రస్థాయి ఉత్తమ లెక్చరర్ అవార్డు



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 31/ అక్షరం న్యూస్ :** భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పొలిటికల్ సైన్స్ అధ్యాపకునిగా పనిచేసి ఇటీవల మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీ అయిన కుర్షిద్ అహ్మద్ రాష్ట్రస్థాయి ఉత్తమ లెక్చరర్ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయనకు ప్రభుత్వం నుంచి సమాచారం అందింది. సెప్టెంబర్ 5న జరగనున్న గురుపూజోత్సవ వేడుకలో హైదరాబాదులో ఆయన అవార్డు స్వీకరించనున్నారు. కుర్షిద్ అహ్మద్ ది పాల్వంచ పట్టణం. వీరి తల్లిదండ్రులు అబ్దుల్ రహీం, ఖాసింబీ. ఇంటర్ వరకు చదివి 1996లో కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్ గా తన ప్రస్థానం మొదలుపెట్టారు. 2000 సంవత్సరంలో రికార్డ్ అసిస్టెంట్ గా టేకులపల్లిలో పనిచేశారు. సీనియర్ అసిస్టెంట్ గా ములకలపల్లి కళాశాలలో పనిచేశారు.2014 నుంచి 2024 వరకు భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పొలిటికల్ సైన్స్ లెక్చరర్ గా విధులు నిర్వహించారు. ఇటీవల జరిగిన జనరల్ బదిలీల్లో మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్లారు. కుర్షిద్ అహ్మద్ కు చక్కని పేరు ఉంది. విద్యార్థులకు చదువు నేర్పడంలో ఆయన దిట్ట. తాను పనిచేసిన కళాశాలలో అత్యున్నత విద్యా ప్రమాణాలను నెలకొల్పారు. నూటికి నూరు శాతం ఫలితాలను సాధించారు. చక్కని విద్యాబాలసం చేస్తూ మరోవైపు సాంఘిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. జన్మభూమి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించిన నేపథ్యంలో 2001 లోనే ఆనాటి ఖమ్మం జిల్లా కలెక్టర్ గిరిధర్ చేతుల మీదగా ఉత్తమ సేవా పథకం అందుకున్నారు. హరితహారం,ఓటర్ నమోదు కార్యక్రమాల్లో తనదైన శైలిలో సేవలందించారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి బాలబాలికల్లో చైతన్యాన్ని తీసుకువచ్చారు. 2020లో భద్రాచలం రోటరీ క్లబ్ ఉత్తమ అధ్యాపక అవార్డు ఇచ్చి సత్కరించింది.2022లో ఆచార్య ఎడ్యుకేషనల్ సొసైటీ ఉత్తమ లెక్చరర్ పురస్కారం ఇచ్చి గౌరవించింది. ప్రభుత్వంచే జిల్లా ఉత్తమ అధ్యాపక అవార్డును కూడా తీసుకున్నారు.కుర్షిద్ అహ్మద్ అందించిన సేవలకు గాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ లెక్చరర్ అవార్డుకు ఎంపిక చేయటం విశేషం. కుర్షీద్ అహ్మద్ కు అవార్డు రావడం పట్ల భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల చరిత్ర అధ్యాపకులు తోటమళ్ళ బాలయోగి ప్రత్యేక ప్రశంసలు అందజేశారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులుఅందిపుచ్చుకోవాలని ఆయన కోరారు.

## మంత్రి పొంగులేటి సమక్షంలో కోటేష్ జన్మదిన వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 31/ అక్షరం న్యూస్ :** భద్రాచలం కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్ జన్మదిన వేడుకలు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో ఘనంగా నిర్వహించారు. హైదరాబాదులో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , భద్రాచలం పట్టణ కార్యదర్శి కోటేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం మండల అధ్యక్షులు సరేల్ల నరేష్, బలుసు సతీష్, నవాబు, కృష్ణా రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఫిర్యాదు చేస్తే చర్యలు..

**- ఆగడాలకు పాల్పడితే కేసు నమోదు చేస్తాం..**

**- కల్లూరు ఎస్సై షేక్ షాకీర్**



**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 31 (అక్షరంన్యూస్):** కల్లూరు :మండలములో మైక్రో ఫైనాన్స్ సిబ్బంది స్వయం సహాయక సంఘాలకు చిన్న సన్న నిరుపేద మహిళలకు రుణాలు ఇచ్చి వసూలు చేయడం విషయంలో ఇబ్బంది పెట్టిన ఆగడాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఎస్సై షేక్ షాకీర్ అన్నారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై షాకీర్ మాట్లాడుతూ మండలంలో ప్రతి గ్రామంలో మైక్రో ఫైనాన్స్ సూక్ష్మ రుణాలు స్వయం సహాయక సంఘాలు, మహిళలు 5 గురు సభ్యులు ఒక గ్రూపుగా ఏర్పాటు చేసికొని రుణాలు తీసుకుంటున్నారు. రుణాలు తీసుకున్న సభ్యులలో ఎవరైనా ఒకరు కట్టకపోయినా రాత్రి సమయంలో ఇంటి వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను ఇబ్బందులు పెడుతున్నారన్న విషయం మా దృష్టికి వచ్చిందని అన్నారు. ఎవరికైనా ఇబ్బంది కలిగితే అత్యవసర పరిస్థితులలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 100 కు ఫోన్ చేసిన వెంటనే సహాయ సహకారాలు ఉంటాయని భరోసా కల్పించారు. దీంతో మైక్రో ఫైనాన్స్ రుణాలు తీసుకున్న బాధిత మహిళలు ఎవరైతే ఉన్నారో వారు 100 కు ఫోన్ చేసి మా దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. నెల రోజులుగా మహిళల నుండి 100 కు ఫిర్యాదులు వస్తున్నాయని వివరించారు.మైక్రో ఫైనాన్స్ ద్వారా రుణాలు తీసుకున్న గ్రూప్ సభ్యుల ఇళ్లకు రాత్రి సమయంలో ఎట్టి పరిస్థితులలో వెళ్ళవద్దని ఆయన సూచించారు. ఆర్.బి.ఐ నిబంధనలు అనుసరించకుండా రాత్రి సమయాలలో వెళ్లి ఇబ్బందులకు గురి చేసినట్లయితే అట్టి వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని తెలిపారు.మైక్రో ఫైనాన్స్ సిబ్బంది వారి యొక్క నిబంధనలు ప్రకారం 6గంటల లోపే వసూలు చేయాలని కోరారు. గ్రామాలలో సాయంత్రం 6 గంటల తర్వాత వారి ఇళ్లకు వెళ్లి ఇబ్బంది పెట్టిన, కించపరిచే విధంగా మాట్లాడిన, దురుసుగా ప్రవర్తించిన అట్టి విషయం మా దృష్టికి తీసుకు వస్తే వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. మైక్రో ఫైనాన్స్ సిబ్బంది మితిమీరిన, ఆగడాలు, పోకడలు చేస్తే రాత్రి సమయంలో ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా పాల్పడితే అట్టి విషయాన్ని, సిబ్బంది పూర్తి సమాచారంను మా దృష్టి తీసుకు వచ్చినట్లయితే వారిపై చర్యలు ఉంటాయని తెలిపారు. ఇప్పటికైనా ఫైనాన్స్ సంస్థలు సిబ్బంది 6 గంటల దాటిన తర్వాత వారి ఇళ్లకు వెళ్లొద్దని తెలియజేశారు.

## ఉద్యోగికి పదవి విరమణ తప్పదు
**- మాజీ జెడ్పీటీసీ రవీందర్**



**కరీంనగర్ /చిగురుమామిడి/ఆగస్టు 31 (అక్షరం న్యూస్):** ఉద్యోగికి పదవి విరమణ తప్పదని తాజా మాజీ జెడ్పిటిసి గికురు రవీందర్ అన్నారు. శనివారం రోజు చిగురుమామిడి మండలం కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇందుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇనుకొండ వెంకట రమణారెడ్డి పదవి విరమణ సన్మాన కార్యక్రమానికి జెడ్పీటీసీ గీ కురు రవీందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మండలానికి సుమారుగా 33 సంవత్సరాల కాలం పాటు గ్రామపంచాయతీ కార్యదర్శిగా సేవలందించారని తెలిపారు. ఇందుర్తి గ్రామ ప్రజలకు అందించిన సేవలు మరువలేవని, ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజమేనని అన్నారు. విశ్రాంతి జీవితంలో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపడం తోపాటు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమేష్, ఎంపీడీవో ఖాజమైనుద్దీన్, ఎంపీ ఓ రాజశేఖర్ రెడ్డి, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి చేరిన 5 గురు కౌన్సిలర్లు



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 31/అక్షరంన్యూస్:** ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్య నారాయణపై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆయనకు పదవి నుండి దింపిన బీఆర్ఎస్ పార్టీకి చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలోకి చే రిపోయారు శనివారం హైదరాబాదులోని ఎమ్మెల్యే మదన్మోహన్ నివాసంలో ఎమ్మె ల్యే మదన్మోహన్ వారికి కాంగ్రెస్ పార్టీ కం డువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు కాం గ్రెస్ పార్టీలో చేరిన వారిలో పద్మ శ్రీకాంత్ అల్లం శ్రీను బాలామణి భూదేవి నీలకంఠం ఉన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులువిద్యాసాగర్ గాదెతిరుపతి' శ్రీని వాస్ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సీతారాములు, సీత్యా నాయక్..



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 31 (అక్షరంన్యూస్):** ఖమ్మం : నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా నియమితులైన వెన్నపూసల సీతారాములు, డైరెక్టర్ సీత్యానాయక్ శనివారం మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి వారిద్దరిని అభినందించారు. వెన్నపూసలకి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొడాలి గోవింద రావు, గుడిమళ్ళ మధు, చెర్వు స్వర్ణ, మట్టా దుర్గా రెడ్డి, జొన్నలగడ్డ రవి తదితరులు పాల్గొన్నారు.

## దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన హరినాధబాబు, భద్రకాళి..



**ఖమ్మం/తల్లాడ ఆగస్టు 31 (అక్షరంన్యూస్): ఖమ్మం :** ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియమితులైన బైరు హరినాధబాబు, డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి శనివారం మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి వారిద్దరిని అభినందించారు. హరినాధబాబుకి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు.



# ఆర్టీసీలో మీసేవలు శెభాష్.. అందుకోండి మా అభినందనలు...







**- ఆర్టీసీ ఉద్యోగుల ఉద్యోగ విరమణ అభినందన సభలో ఖమ్మం డిపో మేనేజర్ దినేష్ కుమార్**

**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 31 (అక్షరంన్యూస్):** ప్రజా రవాణా సంస్థ ఆర్టీసీలో సుదీర్ఘకాలం వివిధ హెూదాలలో పనిచేసి ఆరోగ్యంగా సంస్థ నుండి ఉద్యోగ విరమణ పొందుతున్న ఆర్టీసీ ఉద్యోగుల సేవలను “శభాష్ మీ సేవలు అందుకోండి అభినందనలు” అంటూ ఖమ్మం డిపో మేనేజర్ ఉద్యోగులను అభినందించారు. శనివారం సాయంత్రం ఖమ్మం నూతన బస్ స్టేషన్ ప్రాంగణంలోని సమావేశ మందిరంలో డిపో మేనేజర్ పి.దినేష్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అభినందన సభలో ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులను పూలదండలు,పుష్పగుచ్చాలు,జ్ఞాపికలు,బహుమతులతో ఘనంగా సన్మానించారు.ముందుగా సంస్థ యాజమాన్యం తరఫున సన్మాన పత్రం మరియు బహుమతిని ఇచ్చి శాలువాతో డిపో మేనేజర్ దినేష్ కుమార్ మరియు ఆఫీస్ సూపరింటెండెంట్ జయరాజు,అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామయ్య లు ఘనంగా సన్మానించారు.సన్మానం పొందిన వారిలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆకుతోట శ్రీనివాసరావు,రాజ్యలక్ష్మి కంట్రోలర్ చిరుమనేని రామయ్య,వెంకటరత్నమ్మ, మరియు కండక్టర్లు వినుకొండ రామయ్య,రజిని పగడికత్తుల నాగేశ్వరరావు, కమల పొనుగోటి సీతారామారావు, లక్ష్మి దంపతులు ఉన్నారు.తమను ఘనంగా సన్మానించిన ఆర్టీసీ అధికారులకు,ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులకు బంధుమిత్రులకు సన్మాన గ్రహీతలు కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులకు కుటుంబ సభ్యులు సహకరించి వారికి ఏ విధమైన లోటు రాకుండా చూడాలని డిపో మేనేజర్ కుటుంబ సభ్యులకు సూచించారు.వాస్తవంగా ఆర్టీసీలో పని చేస్తున్న ఉద్యోగుల పిల్లలు ఉన్నత విద్యల్లోనూ, ఉద్యోగాల్లోనూ,వృత్తుల్లోనూ రాణిస్తున్నారని తమ తల్లిదండ్రుల కష్టాన్ని, పనితనాన్ని చూసి పిల్లలు రాణించటం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు.రిటైర్మెంట్ తర్వాత తమ విశ్రాంత జీవితాన్ని ప్లాన్ చేసుకోవాలని ఆర్థిక విషయాలను,ఆరోగ్యాలను జాగ్రత్తగా చూసుకోవాలని డిపో మేనేజర్ సూచించారు. ప్రణాళికాబద్ధమైన జీవనం ద్వారా సంపూర్ణ జీవితాన్ని కొనసాగించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజారవాణా సంస్థలో సుదీర్ఘకాలం ఉద్యోగ బాధ్యతలు ఆదర్శవంతంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులను తోటి ఉద్యోగులు బంధుమిత్రులు,కుటుంబ సభ్యులు శాలువాలు, పూలదండలు, జ్ఞాపికలతో ఘనంగా ఆత్మీయంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ పి. దినేష్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామిశెట్టి రామయ్య,ఆఫీసు సూపరింటెండెంట్ జయరాజు మరియు ఉద్యోగ,కార్మిక సంఘాల నాయకులు గడ్డం లింగమూర్తి,ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు, దమ్మాలపాటి శ్రీనివాసరావు,అప్పన పురుషోత్తమ రావు,కొమ్ము వినోదరావు,గుండు మాధవరావు,చావా రమేష్,గుగ్గిళ్ళ రోశయ్య,హెచ్చు బసవయ్య రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు తోకల బాబు,సామినేని శ్యామ్ సుందర్రావు, కందుల వెంకటేశ్వర్లు,జంగం వెంకటేశ్వర్లు, తిప్పారెడ్డి ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రెండ్రోజులు భారీ వర్షాలు..





**- గత రెండు రోజుల నుంచి భారీగా కురుస్తున్న వర్షాలకు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి...**
**- అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దు...**
**- తాసిల్దార్ పివి రామకృష్ణ, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, ఎస్ఐ కూచిపూడి జగదీష్**

**ఖమ్మం /తల్లాడ ఆగస్టు 31 ( అక్షరంన్యూస్ ):** రెండు రోజుల పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం శనివారం ఉదయం వాయగుండంగా మారింది. దీంతో ఈరోజు, రేపు తెలంగాణ రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్వాతావరణ కేంద్రం హెచ్చరికలు జారీ చేసింది. రెండు రోజులు రాష్ట్రంలో రెడ్ అలర్ట్ ప్రకటించింది. ప్రస్తుతం బంగాళాఖాతంలో వాయుగుండం కొనసాగుతుంది.. రేపు తెల్లవారు జామున కళింగపట్నం, విశాఖపట్టణం, గోపాల్ పూర్ ప్రాంతాల్లో తీరందాటే అవకాశం ఉంది. ఈ క్రమంలో తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

**అప్రమత్తమైన అధికార యంత్రాంగం..**

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కురుస్తున్నాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలుచోట్ల భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వరద నీరు రోడ్లపైకి చేరడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు.మండలంలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీవో. ఎమ్మార్వో. ఎస్సై. సూచించారు. మండల పరిధిలోని బీరోలు వద్ద గల రహదారిని పరిశీలించారు. మేడిద పల్లి... సుబ్లేడు వాగు అవతల ఇవతల ట్రాక్టర్లు పెట్టి ప్రజలను అప్రమత్తం చేశారు ఇప్పటికే వాగులు పొంగిపొర్లడంతో అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు.

# స్వేచ్ఛ పేరుతో మోసపోవద్దు..!

**- ‘నైతికతే నిజమైన స్వేచ్ఛ’ సెప్టెంబర్ 1 నుండి 30 వరకు దేశవ్యాప్త జాగృతి ఉద్యమం ..**
**- (జమాఅతె ఇస్లామీ హింద్ జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్)**




**ఖమ్మం/ తల్లాడ ఆగస్టు 31 (అక్షరంన్యూస్):** నైతికతే నిజమైన స్వేచ్ఛ' మహిళా విభాగం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1 నుండి 30 వరకు దేశవ్యాప్త జాగృతి ఉద్యమం నిర్వహిస్తుందని జమాఅతె ఇస్లామీ హింద్ ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు అస్మా అన్జుమ్ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ స్వేచ్ఛ.. అంటే కళ్లెంలేని గుర్రంలా ఇష్టమొచ్చినట్లు జీవించడమా.. లేట్ నైట్ పబ్ కల్చర్.. నచ్చినట్లు ఉండటం.. ఇదే ఇప్పుడు స్వేచ్ఛగా మారిపోయింది. ఎలాంటి హద్దులు లేకుండా ఇష్టమొచ్చినట్లు వ్యవహరించడమే స్వేచ్ఛగా భావిస్తున్నారు. ఈ మితిమీరిన స్వేచ్ఛ ఎలాంటి అనర్థాలకు దారితీస్తుందో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. నైతికత లేని స్వేచ్ఛ సమాజాన్ని ఎటు తీసుకెళుతుందో నిత్యం జరుగుతున్న ఘటనలే నిదర్శనం. నైతికంగా దిగజార్చే స్వేచ్ఛ నిజమైన స్వేచ్ఛ కాదు. స్వేచ్ఛ పేరుతో మన సంస్కృతి, సంప్రదాయాలపై జరుగుతున్న దాడిగా చెప్పొచ్చు స్వేచ్ఛ అనేది నైతికతకు పునాదులు వేయాలే కానీ, అనైతిక కార్యకలాపాలకు కారణం కాకూడదు. నైతిక సరిహద్దులలో ఉండే స్వేచ్ఛ మనిషిక రక్షణ కవచంలా ఉంటుంది. నైతిక పరిధి దాటిన స్వేచ్ఛ ఎన్నో అనార్థాలకు కారణమవుతుంది. మితిమీరిన స్వేచ్ఛతో బ్రతికే వారిపై ఎలాంటి ఆంక్షలు లేవు. వారినెవరూ ప్రశ్నించరు. కానీ నైతిక స్వేచ్ఛపై ఎన్నో ఆంక్షలు పెడుతున్నారు అన్నారు. ఖిల్లా అధ్యక్షురాలు అస్ఫియ అన్జుమ్ మాట్లాడుతూ ప్రజలైనా, సమాజమైన, ప్రభుత్వాలైనా నైతిక స్వేచ్ఛకు సంకెళ్లు వేస్తున్నారు. ఇందుకు ఎన్నో ఉదాహరణలు చెప్పుకోవచ్చు. యువతను తప్పుదారిపట్టించే అర్ధనగ్న దుస్తులు ధరిస్తే ఎవరికీ ఎలాంటి అభ్యంతరం లేదు. ఇది అమ్మాయిల స్వేచ్ఛ అని అంతా గొప్పగా చెప్పుకుంటారు. అదే అమ్మాయిలు నైతికంగా, హుందాగా ఉండే హిజాబ్ ధరిస్తే మాత్రం ఎక్కడ లేని అభ్యంతరాలు పుట్టుకొస్తున్నాయి. నైతిక స్వేచ్ఛను పాటించేందుకు సుప్రీంకోర్టు మెట్టెక్కాల్సిన అవసరం ఏర్పడుతుందంటే పరిస్థితి ఎంతలా దిగజారిందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. ఇంద్రనగర్ అధ్యక్షురాలు హుస్సేన్ బీ మాట్లాడుతూ సమాజాన్ని తప్పుదారి పట్టిస్తున్న మితిమీరిన స్వేచ్ఛ అనర్థాల గురించి రాసుకుంటూ పోతే పేజీలు సరిపోవు. ముఖ్యంగా మన సొసైటీలో స్త్రీలు, అమ్మాయిలు, యువతులు స్వేచ్ఛ, సమానత్వం పేరుతో మోసపోతున్నారు. స్త్రీలను డబ్బు సంపాదించే యంత్రంగా, తమ వ్యాపార సామ్రాజ్యాన్ని పెంచుకునే సాధనంగా వాడుకుంటున్నారు. సమాజంలో ప్రబలుతున్న జాడ్యాలను అడ్డుకోవాలంటే స్వేచ్ఛ పేరుతో జరుగుతున్న దాడుల్ని అడ్డుకోవాలి అన్నారు. ఇస్లాంపేట అధ్యక్షురాలు ఖాసిమ షాహిన్ మాట్లాడుతూ క్యాంపెయిన్ లో భాగంగా నైతిక విలువలతో కూడిన స్వేచ్ఛ గురించి అవగాహన కల్పించడానికి మహిళలకు మరియు కాలేజీ విద్యార్థినిలకు ప్రత్యేక సమావేశం నిర్వహించి అవగాహన కల్పిస్తామని అన్నారు, నైతిక స్వేచ్ఛ గురించి, స్వేచ్ఛ పేరుతో జరుగుతున్న మోసాల గురించి కరపత్రాల ద్వారా వివరిస్తామని, నైతిక విలువల్ని ప్రోత్సహించే పలు వీడియో సందేశాలను సోషల్ మీడియాలో ప్రచారం కల్పిస్తామని ఆమె పేర్కొన్నారు. విద్యావంతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జాగృతి ఉద్యమం లోగో ఆవిష్కరించడం జరిగింది. ఈ క్యాంపెయిన్లో పెద్ద ఎత్తున మహిళలు, యువతులు, విద్యార్థినిలు పాల్గొనాలని ఆమె పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షురాలు సమీనా, నుసరత్, హాజీర సదఫ్, నాజియా తబస్సు , ఫర్జానా , నసీమా, జహీరా నూర్జహాన్ ఆరిఫా, ఫాతిమా పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609